క్రైమ్ మిర్రర్®

Voice of Anti Corruption

హైదరాబాద్
29-11-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:16
సంచిక: 250

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

అడ్డంకులన్నీ తొలగిస్తాం..

మహిళా కోటాపై ప్రధాని మోదీ

- నారీశక్తికి ఇచ్చిన మాటను నెరవేర్చి తీరుతామన్న ప్రధాని మోదీ
- మహిళా రిజర్వేషన్ల మార్గంలో ఉన్న ప్రతి అడ్డంకిని తొలగిస్తామని స్పష్టీకరణ
- దశాబ్దాలుగా నానుతున్న బిల్లు సాధన కోసం తానూ శ్రమిస్తున్నానని వెల్లడి
- మహిళా సాధికారత విషయంలో తమ సంకల్పాన్ని ఎవరూ ఆపలేరని ప్రకటన
- దేశ మహిళా లోకం ఆశీస్సులు తమ ప్రభుత్వానికే ఉన్నాయని స్పష్టం

దేశంలోని నారీశక్తికి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడానికి తమ ప్రభుత్వం పూర్తి కట్టుబాటుతో ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. మహిళా రిజర్వేషన్ల అమలులో

2లో

డీలిమిటేషన్ బిల్లుకు బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతు

- బిల్లుకు అనుకూలంగా ఓటు వేయనున్న బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యులు
- తెలంగాణ లోక్‌సభ స్థానాల సంఖ్య 17 నుంచి 26కు పెరిగే అవకాశం
- 2051 వరకు రాష్ట్రాల ప్రాతినిధ్య వాటా మారకుండా రక్షణపై హర్షం
- డీఎంకే బాటలోనే మద్దతు ప్రకటించిన తెలంగాణ ప్రధాన ప్రతిపక్షం

భాగ్యనగరంలో లండన్ మోడల్!

హైదరాబాద్ ట్రాఫిక్ కష్టాలకు కొత్త పరిష్కారం ప్రత్యామ్నాయ ప్రజా రవాణా వ్యవస్థ అవసరం

హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ సమస్య పెరుగుతూనే ఉంది. ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపడుతున్న రోజురోజుకు ఈ సమస్య పెరుగుతుంది తప్ప తగ్గడం లేదు. రోడ్లు వెడల్పు చేయడం, ఫ్లై ఓవర్లు నిర్మించడం ద్వారా మాత్రమే పరిష్కరించలేమని.. ప్రైవేటు వాహనాలకు ధీటుగా బస్సులు, మెట్రోను అనుకూలమైన ప్రత్యామ్నాయాలుగా మార్చే సమన్వయ ప్రజా రవాణా వ్యవస్థ అవసరం.



క్రైమ్ మిర్రర్, హైదరాబాద్

ముఖ్యంగా ట్రాన్స్‌పోర్ట్ ఫర్ లండన్ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ శశివర్మ సూచించిన లండన్ రవాణా సంస్కరణల పాఠాలు హైదరాబాద్కు మార్గదర్శకంగా నిలిచే అవకాశం ఉంది. ఇటీవల హైదరాబాద్ మెట్రో రైల్ భవన్ లో ఉన్నతాధికారులతో జరిగిన సమావేశంలో ఆయన లండన్ నగరం తన రవాణా నెట్వర్క్ ను ఎలా పునర్వ్యవస్థీకరించుకుందో వివరిస్తూ.. హైదరాబాద్ పరిశీలించాల్సిన కీలక అంశాలను ప్రస్తావించారు.

ఒకే గొడుగు కిందకు రవాణా వ్యవస్థ..

భాగ్యనగరంలో ట్రాఫిక్ రద్దీని నివారించేందుకు లండన్ మోడల్ పరిశీలనలో ఉంది. నగరంలో విస్తరిస్తున్న కొద్ది తలెత్తిన ట్రాఫిక్ సమస్యలను అధిగమించేందుకు లండన్ 2000లో రైళ్లు, రోడ్లు, అండర్ గ్రౌండ్, బస్సులు, సబర్బన్ రైలు సేవలకు బాధ్యత వహించే 14 సంస్థలను ఒకే గూడుకు కిందకు ట్రాన్స్‌పోర్ట్ ఫర్ లండన్ గా తీసుకువచ్చింది. ఈ ఏకీకృత విధానం వివిధ రవాణా మాధ్యమాల మధ్య సమన్వయాన్ని మరింత సులభతరం చేసింది. ఇదే తరహాలో ప్రజా రవాణా, రోడ్లు, ట్రాఫిక్ నిర్వహణ బాధ్యతలు ఉన్న సంస్థల మధ్య సమన్వయాన్ని మరింత

- మిగతా 2వ పేజీలో

ఏసీబీకి మాయని మచ్చ!

దర్యాప్తు పేరుతో లంచాలు డిమాండ్ చేశారని సంచలన ఆరోపణలు

డిజిటల్ ఆధారాలతో ఓ బాధితుడి ఫిర్యాదు

అవినీతి నిరోధక శాఖలో కొనసాగుతున్న అంతర్గత విచారణ

క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:

తెలంగాణలో దూకుడుగా ఉంది ఏసీబీ. అవినీతి తిమింగలాల భారతం పడుతూ వస్తోంది. వందల కోట్ల అవినీతికి పాల్పడిన అధికారులపై గురి పెట్టింది. అటువంటి తెలంగాణ అవినీతి నిరోధక శాఖ పై పెద్ద మరకపడింది. దర్యాప్తు పేరుతో ఏసీబీ అధికారులు లంచాలు డిమాండ్ చేసి స్వీకరించారని..



- మిగతా 2వ పేజీలో



అండాల అక్రమ రవాణా కేసులో వెలుగులోకి సంచలన విషయాలు

- అండాల అక్రమ సేకరణ కేసులో దర్యాప్తు విస్తృతం
- ప్రధాన నిందితుడి విచారణలో వెలుగులోకి కీలక ఆధారాలు
- హైదరాబాద్‌లోని ఒయాసిస్ కార్పొరేట్ ఆఫీసులో పోలీసుల తనిఖీలు
- వ్యవస్థీకృత ముఠాలు, ఫర్టిలిటీ కేంద్రాల పాత్రపై లోతుగా విచారణ
- నకిలీ పత్రాలు, ఆర్థిక లావాదేవీలపై దృష్టి సారించిన పోలీసులు

ఆ ఇద్దరిలో ఒక్కరికే!

రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తే..

వెంకటరెడ్డిని తొలగించాల్సిందే

మరోసారి మంత్రివర్గ విస్తరణ పై గట్టి చర్చ



క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:

తెలంగాణ కాంగ్రెస్ రాజకీయాల్లో మంత్రివర్గ విస్తరణ మరోసారి హాట్ టాపిక్ గా మారింది. త్వరలో మంత్రివర్గ విస్తరణ ఉంటుందన్న టాప్ నడుస్తోంది. ఈనాపథ్యంలో కోమటిరెడ్డి సోదరుల మధ్య మంత్రి పదవి వ్యవహారం గట్టి చర్చకు దారి తీస్తోంది.

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మంత్రి పదవి కోసం చేస్తున్న పట్టుదల, ఆయన సోదరుడు, ప్రస్తుత మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని తప్పిస్తే తప్ప రాజగోపాల్ రెడ్డికి చాన్స్ దక్కదు.

- మిగతా 2వ పేజీలో



ఏపీలో పెట్టుబడులకు చట్టపరమైన రక్షణ..

- ప్రభుత్వాలు మారినా పాలసీలు మారవని భరోసా!
- ఏపీలో పరిశ్రమలకు రక్షణ కల్పించేందుకు 'ఇన్వెస్ట్‌మెంట్ ప్రొటెక్షన్ యాక్ట్-2026'
- ప్రభుత్వాలు మారినా రాయితీలు, భూ కేటాయింపులు రద్దు కాకుండా చట్టబద్ధమైన భద్రత
- వివాదాల పరిష్కారానికి రిటైర్డ్ న్యాయమూర్తి లేదా సీఎస్ నేతృత్వంలో ప్రత్యేక కమిటీ
- వచ్చే ఏడాది ఏప్రిల్ నుంచి చట్టాన్ని అమలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్న ప్రభుత్వం

హెచ్ఎండీఏకు షాక్..

- కోకాపేట, మూసాపేట భూముల వేలం రద్దు.. ఒక్కరూ కొనలేదు!
- ఒక్క బిడ్ కూడా దాఖలు కాకపోవడంతో వేలం ప్రక్రియను నిలిపివేస్తున్నట్లు ప్రకటన
- భారీగా పెంచిన కనీస ధరల వల్లే బిడ్డర్లు ముందుకు రాలేదని విశ్లేషణ
- చిన్న ప్లాట్ల వేలంలో మాత్రం ప్రభుత్వానికి భారీగా సమకూరిన ఆదాయం
- జనవరి లేదా ఫిబ్రవరిలో ఈ ప్లాట్లను మళ్లీ వేలం వేయాలని హెచ్ఎండీఏ యోచన

3లో

850 సీట్ల ప్రతిపాదన వెనుక రాజకీయ వ్యూహం..

- చంద్రబాబు, జగన్‌కు రాహుల్ గాంధీ పిలుపు
- రాజ్యాంగ పరిరక్షణకు ప్రాంతీయ పార్టీలు ఏకం కావాలని రాహుల్ గాంధీ విజ్ఞప్తి
- నియోజకవర్గాల పునర్విభజనతో ప్రజాస్వామ్యానికి ముప్పు పొంచి ఉందని వ్యాఖ్య
- మహిళా రిజర్వేషన్ల అమలుకు లోక్‌సభ స్థానాల పెంపు అవసరం లేదని స్పష్టీకరణ



ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసేలా నియోజకవర్గాల సరిహద్దులను మార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నది కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రధాన ఆరోపణ. దేశ రాజకీయ భవిష్యత్తును ప్రభావితం చేసే ఈ పరిణామాలపై ప్రాంతీయ పార్టీల అధినేతలు కూడా స్పందించాలని ఆయన కోరారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మౌనం వీడి ప్రజాస్వామ్య పరిరక్షణకు తమ వైఖరిని వెల్లడించాలని విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదిత

- మిగతా 2వ పేజీలో



ఆ ఇద్దరిలో ఒక్కరికే!

అయితే వెంకటరెడ్డి తో తనకు సంబంధం లేదని.. తనకు పదవి ఇవ్వాల్సిందేనని రాజగోపాల్ రెడ్డి తేల్చి చెబుతున్నారు. మంత్రివర్గంలో ఒకే కుటుంబానికి రెండు బెర్త్ లు దక్కడం అసాధ్యం అని రాజగోపాల్ రెడ్డికి తెలియంది కాదు. అయినా సరే తనకు మంత్రి పదవి ఇవ్వాలని ఆయన కోరుకుంటూ వచ్చారు.

పరోక్ష ఒత్తిడి..

కోమటిరెడ్డి వెంకటరెడ్డి కీలక శాఖలకు ప్రాతినిథ్యం వహిస్తున్నారు. క్యాబినెట్లో ఖాళీగా ఉన్న బెర్తుల కోసం రెడ్డి సామాజిక వర్గం నుంచి కాకుండా ఇతర వర్గాల నుంచి తీవ్ర పోటీ ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో రాజగోపాల్ రెడ్డి మంత్రి పదవి కావాలని గట్టిగా పట్టుబడుతున్నారంటే.. వెంకటరెడ్డిని తప్పించి అయినా లేదా ఆయనకు ప్రత్యామ్నాయంగా అయినా అవకాశం కల్పించాలని పరోక్షంగా ఒత్తిడి తెస్తున్నారు. గతంలో తాము ఒకే కుటుంబం కాదంటూ రాజగోపాల్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మాకు మేమే వేరు.. మా



రాజకీయ దారులు వేరు అని చెప్పుకుంటూ వచ్చారు రాజగోపాల్ రెడ్డి. మంత్రి పదవి విషయంలో ఆ లెక్కలను తనకు అనుకూలంగా మార్చుకోవాలని చూస్తున్నారు.

అసహనంతో..

మంత్రి పదవి ఆలస్యం అవుతుండడంతో రాజగోపాల్ రెడ్డిలో ఒక రకమైన అసంతృప్తి బయటపడుతోంది. నిధుల కొరత, గత హామీల ప్రస్తావనతో రాజగోపాల్ రెడ్డి దూకుడు పెంచుతుండగా.. అది అన్నదమ్ముల మధ్య ఉన్న రాజకీయ సమీకరణలపై ప్రభావం చూపుతోందని చర్చ జోరుగా సాగుతోంది. అయితే పార్టీ అధిష్టానం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ వ్యవహారాన్ని ఎలా డీల్ చేస్తారు అనేది ఆసక్తికరంగా మారింది. కుటుంబ సమీకరణలు, సామాజిక న్యాయం, పార్టీ క్రమశిక్షణ మధ్య సమకూర్యత పాటిస్తూ అధిష్టానం నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. మంత్రి పదవి కోసం రాజగోపాల్ రెడ్డి గట్టి పోరాటం సాగిస్తున్నారు. మరి తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ గా నియమితులైన బిఎం సందీప్ ఎలా దీనిని దారికి తెస్తారో చూడాలి.

డీలిమిటేషన్ బిల్లుకు బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతు

(మొదటి పేజీ తరువాయి)



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న సవరించిన నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) బిల్లుకు భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) సంపూర్ణ మద్దతు ప్రకటించింది. పార్లమెంట్లో ఈ బిల్లుకు అనుకూలంగా తమ పార్టీకి చెందిన ముగ్గురు రాజ్యసభ సభ్యులు ఓటు వేస్తారని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా స్పష్టం చేశారు. తెలంగాణ ప్రయోజనాలే పరమావధిగా ఈ కీలక నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. డీలిమిటేషన్ అంశంపై తమ వైఖరి ఎప్పుడూ స్పష్టంగానే ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. దక్షిణాది రాష్ట్రాల పార్లమెంటరీ ప్రాతినిధ్యంలో ఎలాంటి తగ్గుదల ఉండకూడదని, తెలంగాణకు జరిగే ఏ అన్యాయాన్నీ సహించేది లేదని తేల్చిచెప్పారు. 2051 వరకు అంతర్రాష్ట్ర ప్రాతినిధ్య నిష్పత్తి మారకుండా రక్షణ కల్పించాలనేది తమ డిమాండ్ అని గుర్తుచేశారు. అన్ని రాష్ట్రాల్లో సీట్లను 50 శాతం సమానంగా పెంచాలన్న తాజా ప్రతిపాదన తమ ఆందోళనలను పరిష్కరిస్తోందని తెలిపారు. ఈ సవరించిన బిల్లు ఆమోదం పొందితే తెలంగాణ లోక్సభ స్థానాల సంఖ్య ప్రస్తుతమున్న 17 నుంచి ఏకంగా 26కు పెరుగుతుందని కేటీఆర్ వివరించారు. మహిళా రిజర్వేషన్ల చట్టాన్ని అమలు చేయడానికి తాము ఎప్పుడూ కట్టుబడి ఉన్నామని, దానికి నియోజకవర్గాల పునర్విభజన మార్గం సుగమం చేస్తోందని అన్నారు. కాగా, తమిళనాడులోని డీఎంకే సైతం తమ ప్రధాన డిమాండ్లను ఆమోదించినందుకుగానూ బిల్లుకు మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ వెనువెంటనే బీఆర్ఎస్ కూడా ఇదే బాటలో నిర్ణయం తీసుకోవడం జాతీయ రాజకీయాల్లో ప్రాధాన్యం సంతరించుకుంది.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న సవరించిన నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) బిల్లుకు భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) సంపూర్ణ మద్దతు ప్రకటించింది. పార్లమెంట్లో ఈ బిల్లుకు అనుకూలంగా తమ పార్టీకి చెందిన ముగ్గురు రాజ్యసభ సభ్యులు ఓటు వేస్తారని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా స్పష్టం చేశారు. తెలంగాణ ప్రయోజనాలే పరమావధిగా ఈ కీలక నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. డీలిమిటేషన్ అంశంపై తమ వైఖరి ఎప్పుడూ స్పష్టంగానే ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. దక్షిణాది రాష్ట్రాల పార్లమెంటరీ ప్రాతినిధ్యంలో ఎలాంటి తగ్గుదల ఉండకూడదని, తెలంగాణకు జరిగే ఏ అన్యాయాన్నీ సహించేది లేదని తేల్చిచెప్పారు. 2051 వరకు అంతర్రాష్ట్ర ప్రాతినిధ్య నిష్పత్తి మారకుండా రక్షణ కల్పించాలనేది తమ డిమాండ్ అని గుర్తుచేశారు. అన్ని రాష్ట్రాల్లో సీట్లను 50 శాతం సమానంగా పెంచాలన్న తాజా ప్రతిపాదన తమ ఆందోళనలను పరిష్కరిస్తోందని తెలిపారు. ఈ సవరించిన బిల్లు ఆమోదం పొందితే తెలంగాణ లోక్సభ స్థానాల సంఖ్య ప్రస్తుతమున్న 17 నుంచి ఏకంగా 26కు పెరుగుతుందని కేటీఆర్ వివరించారు. మహిళా రిజర్వేషన్ల చట్టాన్ని అమలు చేయడానికి తాము ఎప్పుడూ కట్టుబడి ఉన్నామని, దానికి నియోజకవర్గాల పునర్విభజన మార్గం సుగమం చేస్తోందని అన్నారు. కాగా, తమిళనాడులోని డీఎంకే సైతం తమ ప్రధాన డిమాండ్లను ఆమోదించినందుకుగానూ బిల్లుకు మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ వెనువెంటనే బీఆర్ఎస్ కూడా ఇదే బాటలో నిర్ణయం తీసుకోవడం జాతీయ రాజకీయాల్లో ప్రాధాన్యం సంతరించుకుంది.

ఏసీబీకి మాయని మచ్చ!

అక్రమ ప్రయోజనాలు చేకూర్చారని.. ప్రజలను బెదిరించి బ్లాక్మెయిల్ కు పాల్పడ్డారని ఓ ఫిర్యాదుదారుడు సంచలన ఆరోపణలు చేయడం ఇప్పుడు హాట్ టాపిక్ అవుతోంది. రంగారెడ్డి రేంజ్ ఇన్స్పెక్టర్ సహా కొందరు ఏసీబీ అధికారులపై ఇటువంటి ఆరోపణలు వచ్చాయి. వాటికి సంబంధించిన ఆడియో, వీడియో రికార్డులను ఆధారంగా సమర్పించినట్లు ఫిర్యాదుదారుడు పేర్కొన్నాడు. దీంతో దీనిపై విభాగపరమైన విచారణకు ఆదేశించాల్సిన పరిస్థితి వచ్చింది.

వారం రోజుల కిందట..

వారం రోజుల కిందట ఏసీబీ జాయింట్ డైరెక్టర్కు సమర్పించిన వినతి పత్రంలో ఫిర్యాదుదారుడు పలు కీలక అంశాలను ప్రస్తావించాడు. జూన్ 20న ఆధారాలతో కూడిన సమగ్ర ఫిర్యాదు చేసినప్పటికీ, విచారణలో తనకు తగిన అవకాశం ఇవ్వడం లేదని.. తనను కేవలం డిపార్ట్మెంటల్ విట్నెస్ గా కాకుండా అసలు ఫిర్యాదుదారుడిగా, సమాచారం ఇచ్చిన వ్యక్తిగా గుర్తించాలని కోరారు. లంచాల డిమాండ్, బెదిరింపులు, బ్లాక్ మెయిల్ కు సంబంధించిన ఆడియో, వీడియో ఆధారాలను సెంట్రల్ జోన్ ఎసిబి జాయింట్ డైరెక్టర్కు వ్యక్తిగతంగా అందజేసినట్లు తెలిపారు. నవంబర్ 6, 10, 17 తేదీల్లో షెడ్యూల్ చేసిన విచారణకు సిద్ధమయ్యేందుకు అవసరమైన ఛార్జ్ మెమో, విచారణ అధికారి నియామక ఉత్తర్వులు వంటి కీలక పత్రాలను తనకు అందజేయలేదని ఆరోపించారు.

ఏసీబీ స్పందన..

అయితే ఫిర్యాదుదారుడి సంచలన ఆరోపణలపై ఏసీబీ స్పందించింది. నవంబరు 25న ఒక ప్రకటన విడుదల చేసింది. తమ శాఖలో అవినీతి పట్ల జీరో టాలరెన్స్ విధానంతో వ్యవహరిస్తున్నామని స్పష్టం చేసింది. ఏసీబీ అధికారి పై ఆరోపణలపై నిష్పక్షపాతంగా, సమగ్రంగా విచారణ కొనసాగుతోందని వెల్లడించింది. ఫిర్యాదు చేస్తున్న వ్యక్తి గతంలో అక్రమాస్తుల కేసులో ఏసీబీ చేత నమోదు చేయబడిన అధికారి అని పేర్కొంటూనే.. విచారణ అధికారి ముందు హాజరుకావాలని మూడుసార్లు పిలిచినా అతను రాలేదని ఏసీబీ స్పష్టం చేసింది.

ప్రజల్లో నమ్మకం పెంచుకుంటున్న వేళ..

తెలంగాణ ఏసీబీ జాతీయ స్థాయిలో సైతం గుర్తింపు సాధించింది. పెద్ద ఎత్తున అవినీతి అధికారులను పట్టుకొని వందల కోట్ల అక్రమాస్తులను స్వాధీనం చేసుకుంది. అవినీతిపై ఉక్కు పాదం మోపుతూ ప్రజల్లో నమ్మకాన్ని పెంచుకుంటోంది. ఇటువంటి సమయంలో సొంత శాఖ అధికారుల పైనే లంచాలు, బెదిరింపుల ఆరోపణల రావడం ఏసీబీ ప్రతిష్టకు ఇబ్బందికరంగా మారింది. అటు ఫిర్యాదుదారుడు పత్రాల డిమాండ్, ఆడియో వీడియో ఆధారాల వాదన, విచారణకు హాజరు కాలేదన్న ఏసీబీ వివరణల నేపథ్యంలో.. ఈ అంతర్గత దర్యాప్తు ఏ దిశగా సాగుతుంది? ఏసీబీ తన విశ్వసనీయతను ఎలా నిలబెట్టుకుంటుందన్న దానిపై సర్వత్ర ఆసక్తి నెలకొంది.

భాగ్యనగరంలో లండన్ మోడల్!

మెరుగుపరిచేందుకు హైదరాబాద్ కూడా ఇలాంటి విధానాన్ని పరిశీలించాలని సూచనలు వచ్చాయి. సీఎం రేవంత్ ఆదేశాల మేరకు పట్టణ రవాణా, మెట్రో రైలు ప్రభుత్వ సలహాదారుడు ఎన్ వి ఎస్ రెడ్డి ఈ కీలక సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

అలా చేస్తేనే..

భాగ్యనగరంలో ప్రభుత్వం ఎన్నో రకాల ప్రయోగాలు చేసింది. కానీ అవి పూర్తిస్థాయిలో సత్ఫలితాలు ఇవ్వలేదు. ఈ పరిస్థితుల్లో ప్రజా రవాణా పెరిగితే వ్యక్తిగత వాహనాలు సంఖ్య తగ్గే అవకాశం ఉంది. హైదరాబాదులో బస్సుల సంఖ్యను పెంచడంతోపాటు ఫుట్ పాత్లను మెరుగుపరచాల్సిన అవసరం ఉంది. నివాస ప్రాంతాలు, కాలనీలను మెట్రో స్టేషన్లతో అనుసంధానించేలా బస్సులు నడిచేందుకు అనువైన ఫుట్ పాత్లు ఉంటే.. ప్రయాణాల మొదటి, చివరి దశలు సులభం అవుతాయి. తద్వారా ప్రయాణికులు ప్రైవేటు వాహనాలను ఇంట్లోనే వదిలి పెట్టేందుకు మొగ్గు చూపుతారు. హైదరాబాదులో ప్రజా రవాణా వాటా 40 శాతానికి పైగా ఉండే స్థితి నుంచి 28 శాతానికి పడిపోయిందని.. దీనిని తిరిగి 40 శాతానికి చేర్చి.. క్రమంగా 60 శాతానికి మించి తీసుకెళ్లే లక్ష్యంతో పరిచేయాలన్న సూచనలు వచ్చాయి. రోడ్ల వెడల్పు, ఫ్లై ఓవర్లు తాత్కాలిక ఉపశమనాన్ని ఇస్తున్నాయి. అందుకే ఇప్పుడు లండన్ మోడల్ తోనే భాగ్యనగరం గట్టెక్కే అవకాశం ఉంది.

అడ్డంకులన్నీ తొలగిస్తాం..



ఎదురయ్యే ప్రతి అడ్డంకిని తొలగిస్తామని హామీ ఇస్తూ ఆయన శనివారం సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా కీలక ప్రకటన చేశారు. పార్లమెంట్, రాష్ట్రాల శాసనసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెరగకుండా ఏ శక్తీ అడ్డుకోలేదని తేల్చిచెప్పారు.మహిళా రిజర్వేషన్ బిల్లు దశాబ్దాలుగా పెండింగ్లో ఉందని ప్రధాని గుర్తుచేశారు. ఈ హక్కును సాధించడం కోసం నిరంతరం కృషి చేస్తున్న వారిలో తానూ ఒకడినని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఎంతో మంది మహిళలు ఈ అంశాన్ని వ్యక్తిగతంగా తన దృష్టికి తెచ్చారని, లెక్కలేనన్ని ఉత్తరాలు రాసి తమ ఆకాంక్షలను పంచుకున్నారని తెలిపారు. దేశంలోని నారీశక్తి ఆశీస్సులు, సంపూర్ణ మద్దతు తమ ప్రభుత్వానికే ఉన్నాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు.మహిళలకు చట్టసభల్లో సముచిత వాటా కల్పించే విషయంలో తమ దృఢ సంకల్పాన్ని ఎవరూ ఆపలేరని ప్రధాని హెచ్చరించారు. ఈ బిల్లును వ్యతిరేకించే రాజకీయ పార్టీలు అసెంబ్లీలు, పార్లమెంట్లో మహిళల భాగస్వామ్యాన్ని ఎప్పటికీ అడ్డుకోలేవని స్పష్టం చేశారు. మహిళల రాజకీయ ప్రాతినిధ్యం మరింత పెరగడం కేవలం కొద్దిరోజుల వ్యవధి మాత్రమేనని, ఇచ్చిన మాట ప్రకారం మహిళా సాధికారతను త్వరలోనే సంపూర్ణంగా సాకారం చేస్తామని ప్రధాని తేల్చిచెప్పారు.

చంద్రబాబు, జగన్ తక్షణమే గళమెత్తాలి

(మొదటి పేజీ తరువాయి)

ఆరోపించారు. కేంద్రంలోని ఎన్డీయే కూటమిలో ఉన్నవారైనా, బయట ఉన్నవారైనా దేశ భవిష్యత్తు కోసం కళ్లు తెరవాలని, చంద్రబాబు, జగన్ వంటి నేతలు రాజ్యాంగ రక్షణ కోసం ముందడుగు వేయాలని ఆయన కోరారు. రాహుల్ గాంధీ తన ప్రసంగంలో లోక్సభ స్థానాల సంఖ్యను 543 నుంచి ఏకంగా 850కి పెంచాలనే ప్రతిపాదనను తీవ్రంగా తప్పుపట్టారు. మహిళా రిజర్వేషన్ల పేరుతో కేంద్ర ప్రభుత్వం ఈ ఎత్తుగడను తెరపైకి తెస్తోందని విమర్శించారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ఇప్పటికే పార్లమెంటు ఆమోదం పొందిందని, ప్రస్తుతమున్న 543 స్థానాల్లోనే దానిని తక్షణమే అమలు చేయవచ్చని ఆయన స్పష్టం చేశారు. అలాంటప్పుడు సీట్లను 850కి పెంచాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. ఈ 850 సంఖ్య భారత ప్రజాస్వామ్య పునాదులను దెబ్బతీసే చర్య అని ఆయన ఆరోపించారు.ఎన్నికల నియోజకవర్గాల సరిహద్దులను తమకు అనుకూలంగా మార్చుకునేందుకే బీజేపీ ఈ కొత్త మార్గాన్ని ఎంచుకుందని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఒక చిత్రకారుడి చేతికి ఖాళీ కాన్వాస్ ఇస్తే నచ్చిన బొమ్మ గీసుకున్నట్లుగా, బీజేపీకి 850 సీట్లతో మొత్తం దేశ ఎన్నికల మ్యాప్ను ఇష్టానుసారంగా మార్చే వెసులుబాటు లభిస్తుందని అన్నారు. తమకు వ్యతిరేకంగా ఉన్న ఓటర్లు, వర్గాలను బలహీనపరిచేందుకు, విపక్ష నాయకులను రాజకీయంగా దెబ్బతీసేందుకు ఈ సరిహద్దుల మార్పును వాడుకుంటారని ఆయన హెచ్చరించారు.ఈ సందర్భంగా అసోం, జమ్మూకశ్మీర్లలో జరిగిన పునర్విభజన ప్రక్రియలను రాహుల్ గాంధీ ఉదాహరణగా ప్రస్తావించారు. అక్కడ అనుసరించిన 'ప్యాక్ అండ్ క్రాక్' వ్యూహాన్ని ఇప్పుడు



దేశవ్యాప్తంగా అమలు చేయాలని చూస్తున్నారని విమర్శించారు. ఒకే నియోజకవర్గంలోని లక్షలాది మంది ఓటర్లను మరో చోటికి మార్చడం, భౌగోళిక సంబంధం లేని ప్రాంతాలను కలిపి సరిహద్దులను విడగొట్టడం వంటి పద్ధతులను అసోంలో బీజేపీకి లబ్ధి చేకూరేలా చేశారని ఆరోపించారు. ఇదే తరహా విధానాన్ని మొత్తం దేశానికి విస్తరిస్తే ఎన్నికలు జరగకముందే ఫలితాలు ఒకవైపు మొగ్గే పరిస్థితి వస్తుందని ఆయన వ్యాఖ్యానించారు.డీలిమిటేషన్ కమిషన్ స్వరూపంపై కూడా రాహుల్ గాంధీ తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే పక్షపాతంగా వ్యవహరిస్తోందని, ఇప్పుడు ప్రతిపాదిత కమిషన్లో ప్రభుత్వ నామినీలు, ప్రధాన ఎన్నికల కమిషనర్ ప్రభావమే ఎక్కువగా ఉండేలా నిబంధనలు తెస్తున్నారని ఆరోపించారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించిన రాహుల్, ఆయన నేతృత్వంలో నిష్పాక్షిక పునర్విభజన సాధ్యం కాదని అన్నారు. ఈ కమిషన్ తీసుకునే నిర్ణయాలను న్యాయస్థానాల్లో సవాలు చేసే అవకాశం లేకుండా చేయడం రాజ్యాంగ విరుద్ధమని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ నిష్పాక్షికమైన, అన్ని పార్టీల ప్రతినిధులతో కూడిన స్వతంత్ర కమిషన్ను డిమాండ్ చేస్తోందని తెలిపారు.సామాజిక న్యాయం అంశాన్ని ప్రస్తావిస్తూ, తాజా జనాభా లెక్కలు, కుల గణనను పరిగణనలోకి తీసుకోకుండా 2011 జనాభా లెక్కల ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన చేయాలని చూడటం అన్యాయమని రాహుల్ గాంధీ అన్నారు. ఓబీసీలు, దళితులు, గిరిజనులు, మైనార్టీల ప్రాతినిధ్యాన్ని అణచివేసేందుకే కుల గణన నివేదికలను పక్కన పెడుతున్నారని ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వ్డ్ స్థానాల సంఖ్యను వచ్చే 40 ఏళ్లపాటు పెరగకుండా స్తంభింపజేయడం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలకు గొడ్డలిపెట్టు అని ఆయన మండిపడ్డారు.గత 2024 లోక్సభ ఎన్నికల్లో సుమారు 14 కోట్ల మంది ఓటర్ల అర్హతలపై పలు అనుమానాలు ఉన్నాయని, ఈ విషయాన్ని ఎన్నికల సంఘం సమాచారమే స్పష్టం చేస్తోందని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. మహారాష్ట్ర, కర్ణాటక, హర్యానా, మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో ఓటర్ల జాబితాల్లో అక్రమ మార్పులు, ఓట్ల తొలగింపు, చేర్పులు జరిగాయని పలు ఉదాహరణలతో వివరించారు. ఈ అవకతవకలను తాము నిరంతరం ఎండగడుతుండటంతో, తప్పించుకునేందుకు ప్రభుత్వం ఇప్పుడు డీలిమిటేషన్ రూపంలో కొత్త ఎత్తుగడలు వేస్తోందని ఆరోపించారు.

దేశంలోని యువత, ముఖ్యంగా జెన్-జీ దేశ భవిష్యత్తు కోసం, రాజ్యాంగ పరిరక్షణ కోసం ముందుకు రావాలని రాహుల్ గాంధీ పిలుపునిచ్చారు.

అండాల అక్రమ రవాణా కేసులో వెలుగులోకి సంచలన విషయాలు

(మొదటి పేజీ తరువాయి)

నగరంలో సంచలనం సృష్టించిన అండాల అక్రమ సేకరణ కేసు దర్యాప్తులో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఇది కేవలం కొందరి వ్యక్తిగత వ్యవహారం కాదని, దీని వెనుక వ్యవస్థీకృత ముఠాలు, పలు ఫర్టిలిటీ కేంద్రాల ప్రమేయం ఉందని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ క్రమంలో దర్యాప్తును అన్ని కోణాల్లో విస్తృతం చేశారు. పేద మహిళలను లక్ష్యంగా చేసుకుని, డబ్బు ఆశ చూపి, వారిని ఇతర రాష్ట్రాల నుంచి అక్రమంగా తరలించి అండాలను సేకరిస్తున్నారనే ఆరోపణలపై పోలీసులు లోతుగా విచారణ జరుపుతున్నారు. ఈ కేసులో ఇప్పటికే అరెస్టయిన నిందితుడు ఎమిరిశెట్టి దుర్గాప్రసాద్ను పోలీసులు కస్టడీలోకి తీసుకుని విచారించగా, కీలక సమాచారం లభించినట్లు తెలుస్తోంది. మరిన్ని వివరాలు రాబట్టేందుకు అతడిని అదనపు కస్టడీకి తీసుకున్నామని పోలీసులు శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. మహిళలను ఫర్టిలిటీ కేంద్రాలు, ఏఆర్టీ బ్యాంకులకు పరిచయం చేయడంలో దుర్గాప్రసాద్ పాత్ర ఎంతవరకు ఉంది? అతడికి గల పరిచయాలు, ఆర్థిక లావాదేవీలు, ఈ దందాలో భాగస్వాములైన ఇతర సహచరుల వివరాలపై పోలీసులు ప్రధానంగా దృష్టి సారించారు. విచారణలో భాగంగా పోలీసులు హైదరాబాద్లోని ఒయాసిస్ హాస్పిటల్స్ కార్పొరేట్ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సోదాల్లో ల్యాప్టాప్లు, ఇతర డిజిటల్ పరికరాలతో పాటు, డోనర్లకు సంబంధించిన రికార్డులు, ఆర్థిక లావాదేవీల పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఆధారాలను ఫోరెన్సిక్ విశ్లేషణకు పంపించి, సాంకేతిక ఆధారాలను సేకరించే పనిలో నిమగ్నమయ్యారు. మహిళలను నియమించుకోవడానికి, వారిని ఫర్టిలిటీ కేంద్రాలకు పరిచయం చేయడానికి వ్యవస్థీకృత కమిషన్ విధానం ఏమైనా అమల్లో ఉందా? ఈ వ్యవహారంలో ఫర్టిలిటీ కేంద్రాల డైరెక్టర్లు, కోఆర్డినేటర్లు, ఏజెంట్ల పాత్ర ఏమిటి? అనే కోణాల్లోనూ దర్యాప్తు ముమ్మరం చేశారు. ఈ కేసులో నకిలీ పత్రాలను సృష్టించి, చట్టాన్ని దుర్వినియోగం చేశారనే ఆరోపణలపైనా పోలీసులు ఆధారాలు సేకరిస్తున్నారు.

హెచ్ఎండీఏకు షాక్..

హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ)కి ఊహించని షాక్ తగిలింది. అత్యంత విలువైన రెండు కీలక భూముల ఈ-వేలానికి ఒక్క బిడ్ కూడా దాఖలు కాకపోవడంతో అధికారులు ఆ ప్రక్రియను రద్దు చేశారు. కోకాపేట నియోపోలిస్ లేఅవుట్, మూసాపేటలోని ఈ భూములను వచ్చే ఏడాది జనవరి లేదా ఫిబ్రవరిలో మళ్లీ వేలానికి ఉంచాలని హెచ్ఎండీఏ యోచిస్తోంది. వివరాల్లోకి వెళితే.. కోకాపేటలోని నియోపోలిస్ లేఅవుట్‌లో 4.59 ఎకరాల (ప్లాట్ నెం. 17) భూమికి ఎకరాకు రూ. 120 కోట్లు, కూకట్‌పల్లి సమీపంలోని మూసాపేటలో 3.15 ఎకరాల స్థలానికి ఎకరాకు రూ. 99 కోట్లుగా హెచ్ఎండీఏ కనీస ధరను (అప్‌సెట్ ప్రైస్) నిర్ణయించింది. శుక్రవారం జరిగిన ఈ వేలంలో పాల్గొనేందుకు ఒక్క సంస్థ లేదా వ్యక్తి కూడా ముందుకు రాలేదు. దీంతో వేలం ప్రక్రియను రద్దు చేసినట్లు అధికారులు ధ్రువీకరించారు. కనీస ధరలు చాలా అధికంగా ఉండటమే ఈ నిరాసక్తతకు ప్రధాన కారణమని రియల్ ఎస్టేట్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. నియోపోలిస్ ప్లాట్‌కు ఎకరాకు రూ. 99 కోట్లు, మూసాపేట భూమికి రూ. 80 కోట్ల వరకు ధర ఉంటే బాగుండేదని పెట్టుబడిదారులు భావించినట్లు తెలుస్తోంది. కాగా, ఇదే కోకాపేట ప్లాట్‌ను 2026 సెప్టెంబర్‌లోనూ ఇదే ధరతో వేలానికి ఉంచగా, అప్పుడు కూడా కేవలం ఒక్కరే బిడ్ వేయడంతో ఆ ప్రక్రియను రద్దు చేసిన విషయం తెలిసిందే. మూసాపేటలోని సర్వే నంబర్ల వివాదంపై కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఒక ట్రక్ అసోసియేషన్ మరికొందరు హైకోర్టును ఆశ్రయించారు. అయితే, వేలంపై మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరించడంతో హెచ్ఎండీఏ ప్రక్రియను ముందుకు తీసుకెళ్లింది. అయినప్పటికీ, బిడ్డర్ల నుంచి స్పందన కరువైంది. అంతకుముందు గురువారం జరిగిన బంజారాహిల్స్‌లోని 8 హుడా లేఅవుట్ ప్లాట్ల వేలానికి కూడా ఒక్క బిడ్ కూడా రాలేదు. అయితే, ఈ పరిణామం రియల్ ఎస్టేట్ రంగంలో పూర్తిస్థాయి మందగమనానికి సంకేతం కాదని నిపుణులు అంటున్నారు. ఇటీవల హెచ్ఎండీఏ నిర్వహించిన చిన్న, మధ్య తరహా ప్లాట్ల వేలం విజయవంతమైంది. బాచుపల్లిలో 50 ప్లాట్లకు గాను 35 అమ్ముడవగా రూ. 48.31 కోట్లు, అమీన్‌పూర్‌లో 8 ప్లాట్లలో 5 అమ్ముడవగా రూ. 28.28 కోట్లు, ఇమ్మ్లలర్వలో 30కి 12 ప్లాట్లు అమ్ముడవగా రూ. 4.5 కోట్ల ఆదాయం ప్రభుత్వానికి సమకూరింది. గతంలో కోకాపేట నియోపోలిస్ లేఅవుట్ భూముల వేలం ద్వారా తెలంగాణ ప్రభుత్వానికి వేల కోట్ల రూపాయల ఆదాయం వచ్చిన సంగతి తెలిసిందే.

ఏపీలో పెట్టుబడులకు చట్టపరమైన రక్షణ..

(మొదటి పేజీ తరువాయి)

ఏపీలో పారిశ్రామిక ప్రగతికి శాశ్వత భరోసా కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ఒక కీలకమైన ముందడుగు వేసింది. రాష్ట్రంలోకి వచ్చే పెట్టుబడులకు పూర్తిస్థాయి రక్షణ కల్పించే లక్ష్యంతో 'ఏపీ ఇన్వెస్ట్‌మెంట్ ప్రొటెక్షన్ యాక్ట్-2026' పేరుతో ఒక ప్రత్యేక చట్టాన్ని తీసుకురాబోతోంది. ప్రభుత్వాలు మారినప్పుడల్లా పారిశ్రామిక విధానాలు, రాయితీలు మారిపోతాయనే పెట్టుబడిదారుల ఆందోళనలను తొలగించడమే ఈ చట్టం యొక్క ప్రధాన ఉద్దేశం. దేశంలోనే తొలిసారిగా రూపొందిస్తున్న ఈ వినూత్న చట్టాన్ని వచ్చే ఏడాది ఏప్రిల్ 1 నుంచి అమలులోకి తీసుకురావాలని ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేసింది. ఇటీవల విశాఖపట్నంలో జరిగిన భాగస్వామ్య సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీకి అనుగుణంగా కేవలం రెండు వారాల్లోనే పరిశ్రమల శాఖ ఈ చట్టం ముసాయిదాను సిద్ధం చేసింది. శుక్రవారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో అధికారులు దీనిపై సమగ్రమైన ప్రజెంటేషన్ ఇచ్చారు. ప్రభుత్వం మారినా తాము ఇచ్చిన హామీలు, కేటాయింపులు రద్దు కాకుండా కఠినమైన చట్టం తెస్తామన్న సీఎం మాటలకు అనుగుణంగా ఈ ముసాయిదా రూపుదిద్దుకుంది.

ఐదు కీలక అంశాలతో రక్షణ

ఈ కొత్త చట్టం ద్వారా పారిశ్రామిక పెట్టుబడులకు ఐదు కీలకమైన అంశాల్లో చట్టపరమైన రక్షణ లభిస్తుంది.

1. భూ కేటాయింపులు: పరిశ్రమలకు కేటాయించిన భూములను తర్వాతి ప్రభుత్వాలు ఏకపక్షంగా రద్దు చేయకుండా నిబంధనలు ఉంటాయి.
2. ప్రోత్సాహకాలు: ప్రభుత్వం ప్రకటించిన ఆర్థిక ప్రోత్సాహకాలు, రాయితీలను భవిష్యత్తులో తగ్గించడం లేదా రద్దు చేయడం సాధ్యపడదు.
3. అనుమతులు: పరిశ్రమల ఏర్పాటుకు జారీ చేసిన అనుమతుల్లో ఎలాంటి మార్పులు చేయకుండా స్థిరత్వం ఉంటుంది.
4. సదుపాయాలు: ప్రాజెక్టులకు కేటాయించిన నీరు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాల కల్పనలో ఎలాంటి ఆటంకాలు ఉండవు.
5. చెల్లింపులు: ఎస్క్రో విధానంలో ప్రోత్సాహకాలు చెల్లించే నిర్ణయాలను రద్దు చేయకుండా భద్రత కల్పిస్తారు.

వివాదాల పరిష్కారానికి ప్రత్యేక కమిటీ

ఈ చట్టం అమలులో ఏవైనా వివాదాలు తలెత్తితే వాటిని పరిష్కరించేందుకు ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేయనున్నారు. రిటైర్డ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి లేదా హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి ఈ కమిటీకి నేతృత్వం వహిస్తారు. ప్రభుత్వ విధానాల వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న పారిశ్రామికవేత్తలు నేరుగా ఈ కమిటీని ఆశ్రయించి తమ సమస్యలను పరిష్కరించుకోవచ్చు.

అమలు దిశగా వేగంగా అడుగులు

ప్రస్తుతం పరిశ్రమల శాఖ సిద్ధం చేసిన ఈ ముసాయిదాను న్యాయశాఖ పరిశీలిస్తోంది. అనంతరం డిసెంబరు మొదటి వారంలో దీనిని పబ్లిక్ డొమైన్‌లో ఉంచి ప్రజలు, నిపుణులు, పారిశ్రామిక సంఘాల నుంచి సలహాలు, సూచనలు స్వీకరిస్తారు. జనవరిలో తుది రూపు ఇచ్చి, ఫిబ్రవరిలో జరిగే అసెంబ్లీ సమావేశాల్లో ఆమోదింపజేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఆ తర్వాత రాష్ట్రపతి ఆమోదం పొంది, ఏప్రిల్ నుంచి చట్టాన్ని పక్కాగా అమలు చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకుంది. విశాఖ సదస్సులో కుదిరిన ఒప్పందాలను క్షేత్రస్థాయిలో వేగంగా అమలు చేయడానికి ఈ చట్టం కీలకం కానుందని, ఇది గ్రీన్ ఎనర్జీ, మ్యానుఫ్యాక్చరింగ్, ఐటీ వంటి రంగాల్లో భారీ పెట్టుబడులను ఆకర్షిస్తుందని పారిశ్రామిక వర్గాలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నాయి.

మోకిలలో 61 నివాస ప్లాట్ల ఈ-వేలానికి ప్రీ-బిడ్ సమావేశం

డిసెంబర్ 15న రెండు విడతల్లో ఆన్‌లైన్ వేలం నిర్వహణ

ఈఎండీ, రిజిస్ట్రేషన్లకు డిసెంబర్ 14 ఆఖరు తేదీ

మౌలిక వసతులు, నిబంధనలపై బిడ్డర్లకు స్పష్టత

సందేహాల నివృత్తికి హెల్ప్‌లైన్ నంబర్ కేటాయింపు

హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ) ఆధ్వర్యంలో మోకిల లేఅవుట్‌లోని ఫేజ్-5 ఓపెన్ ప్లాట్ల ఈ-వేలానికి సన్నాహాలు ముమ్మరంగా సాగుతున్నాయి. శంకరపల్లి సమీపంలోని మోకిల లేఅవుట్ సర్వే నంబర్ 96/r పరిధిలోని 61 నివాస స్థలాల (ఓపెన్ రెసిడెన్షియల్ ప్లాట్లు) ఈ-వేలానికి సంబంధించి హెచ్ఎండీఏ శనివారం (నవంబర్ 28న) ప్రీ-బిడ్ సమావేశాన్ని నిర్వహించింది. ఈ సమావేశానికి ప్లాట్లు కొనుగోలు చేయాలనుకునే ఆసక్తిదారుల నుంచి మంచి స్పందన లభించింది.ఈ కార్యక్రమంలో హెచ్ఎండీఏ అధికారులు, ట్రాన్సాక్షన్ అడ్వైజర్లు పాల్గొని బిడ్డర్లకు లేఅవుట్ ప్రణాళికపై సమగ్ర అవగాహన కల్పించారు. లేఅవుట్ మాస్టర్ ప్లాన్, అంతర్గత రోడ్ల కనెక్టివిటీ, సమీప ప్రాంతాల్లో అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలు, ఆన్‌లైన్ బిడ్డింగ్ ప్రక్రియను వారు వివరించారు. అలాగే తాగునీరు, విద్యుత్ వంటి పౌర వసతులు, ఈఎండీ నిబంధనలు, ప్రాపర్టీ రిజిస్ట్రేషన్ విధానం, వర్తించే భవన నిర్మాణ మరియు అభివృద్ధి నిబంధనలపై బిడ్డర్లు అడిగిన సందేహాలను అధికారులు నివృత్తి చేశారు.

షెడ్యూల్ ప్రకారం, మోకిలలోని 61 ప్లాట్ల ఈ-వేలం డిసెంబర్ 15న ఆన్‌లైన్ పద్ధతిలో జరగనుంది. ఆ రోజున రెండు సెషన్లలో వేలం ప్రక్రియ నిర్వహిస్తారు. మొదటి సెషన్ ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు, రెండో సెషన్ మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు కొనసాగుతుంది. ఈ వేలంలో పాల్గొనడానికి ఆసక్తి గల వారు డిసెంబర్ 14వ తేదీలోగా రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసుకుని, సంబంధిత ఈఎండీ మొత్తాన్ని చెల్లించాల్సి ఉంటుందని అధికారులు స్పష్టం చేశారు.ప్లాట్ల విస్తీర్ణం, లేఅవుట్ బ్రోచర్లు, నిబంధనలు, ఇతర మార్గదర్శకాలకు సంబంధించిన పూర్తి వివరాలను హెచ్ఎండీఏ అధికారిక వెబ్‌సైట్‌లో ఉంచారు. వేలానికి సంబంధించి కొనుగోలుదారులకు ఎలాంటి సాంకేతిక లేదా ఇతర సందేహాలు ఉన్నా పరిష్కరించేందుకు 7416835522 హెల్ప్‌లైన్ నంబర్‌ను సంప్రదించవచ్చని అధికారులు తెలిపారు. మోకిల ప్రాంతంలో మౌలిక వసతులు వేగంగా విస్తరిస్తుండటంతో ఈ ప్లాట్లకు బిడ్డర్ల నుంచి గట్టి పోటీ ఉండే అవకాశం కనిపిస్తోంది.

కాంగ్రెస్ వైఖరి వల్లే కేసీఆర్ ఆమరణ దీక్ష: బోయినపల్లి వినోద్ కుమార్

2004 ఎన్నికల్లో హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ మాట తప్పిందన్న వినోద్ కుమార్

రేపు కరీంనగర్ అలుగునూరు చౌరస్తా వద్ద బీఆర్ఎస్ 'దీక్షా దివస్' సభ

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకానున్న పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



తెలంగాణ ఉద్యమ సమయంలో కాంగ్రెస్ పార్టీ అనుసరించిన కపట వైఖరి, చేసిన ద్రోహమే నాడు కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టడానికి ప్రధాన కారణమని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ పేర్కొన్నారు. 2004 ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రత్యేక తెలంగాణ ఇస్తామని హామీ ఇచ్చి పొత్తు పెట్టుకున్న కాంగ్రెస్, ఆ తర్వాత అధికారంలోకి రాగానే మాట తప్పిందని ఆయన విమర్శించారు.కరీంనగర్‌లో నిర్వహించనున్న 'దీక్షా దివస్' సభ ఏర్పాట్ల నేపథ్యంలో ఆయన మీడియాతో మాట్లాడారు. 'తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో' అనే నినాదంతో 2009 నవంబర్ 29న కేసీఆర్ ఆమరణ దీక్షకు పూనుకున్న విషయాన్ని వినోద్ కుమార్ గుర్తుచేశారు. ఆ సమయంలో ఆయనను అలుగునూరు వద్ద అరెస్టు చేసి ఖమ్మం జైలుకు తరలించారని, ఆ పోరాటమే మలిదశ ఉద్యమాన్ని మలుపు తిప్పి స్వరాష్ట్ర సాధనకు బాటలు వేసిందని వివరించారు.ఈ చారిత్రక ఘట్టాన్ని పురస్కరించుకుని ఆదివారం కరీంనగర్ సమీపంలోని అలుగునూరు చౌరస్తా వద్ద బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రేపు జరగనున్న 'దీక్షా దివస్' బహిరంగ సభకు పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు.

తెలుగు రాష్ట్రాల్లో భారీగా తగ్గిన చికెన్, గుడ్ల ధరలు

కార్తిక మాసం ఎఫెక్ట్‌తో భారీగా తగ్గిన చికెన్ ధరలు

కిలో చికెన్‌పై దాదాపు 50 రూపాయల మేర తగ్గుదల

మార్కెట్లో పడిపోయిన కోడిగుడ్ల విక్రయాలు, రేట్లు

సరఫరా పెరిగి డిమాండ్ తగ్గడమే ధరల పతనానికి కారణం

వచ్చే నెలలో మళ్లీ పెరిగే అవకాశం ఉందంటున్న వ్యాపారులు

తెలుగు రాష్ట్రాల్లో చికెన్, కోడిగుడ్ల ధరలు ఒక్కసారిగా దిగొచ్చాయి. హైదరాబాద్, విజయవాడ నగరాల్లో వీటి ధరలు భారీగా పతనమయ్యాయి. కార్తిక మాసంతో పాటు అయ్యప్ప స్వామి, శివమాల దీక్షల కాలం కావడంతో చాలామంది మాంసాహారానికి దూరంగా ఉంటున్నారు. దీంతో మార్కెట్లో నాన్‌వెజ్ వినియోగం బాగా క్షీణించింది. మరోవైపు పౌల్ట్రీ ఫారాల నుంచి మార్కెట్‌కు సరఫరా యథావిధిగా కొనసాగుతుండటంతో డిమాండ్ లేక ధరలు వేగంగా తగ్గుముఖం పట్టాయి.ఇటీవలి వరకు కొన్ని ప్రాంతాల్లో స్కిన్‌లెస్ చికెన్ ధర కిలో రూ.300 దాటి సామాన్యులకు భారంగా మారింది. అయితే ప్రస్తుతం డిమాండ్ తగ్గడంతో కిలో చికెన్‌పై దాదాపు రూ.50 వరకు ధర తగ్గింది. చికెన్‌తో పాటే కోడిగుడ్ల ధరలు కూడా గణనీయంగా పడిపోయాయి. హైదరాబాద్ జోన్‌లో స్కిన్‌లెస్ చికెన్ కిలో ధర రూ.252కు చేరగా, డ్రెస్డ్ చికెన్ ధర రూ.223గా ఉంది. రిటైల్ లైవ్ బర్డ్ ధర కిలో రూ.144, ఎక్స్-ఫామ్ లైవ్ బర్డ్ ధర రూ.117 వద్ద కొనసాగుతోంది. గతంలో డజన్ గుడ్ల ధర దాదాపు రూ.90 వరకు ఉండగా, ప్రస్తుతం అది రూ.74కు పడిపోయింది. విజయవాడ జోన్‌లో స్కిన్‌లెస్ చికెన్ ధర కిలో రూ.249 కాగా, డ్రెస్డ్ చికెన్ రూ.220గా ఉంది. రిటైల్ లైవ్ బర్డ్ కిలో రూ.142, ఫామ్ లైవ్ బర్డ్ ధర రూ.115 వద్ద పలుకుతున్నాయి. ఇక్కడ డజన్ గుడ్ల ధర ప్రస్తుతం రూ.80 వద్ద ఉంది.కార్తిక మాసం ముగిసే వరకు మార్కెట్లో ఇదే విధమైన పరిస్థితి కొనసాగే అవకాశం ఉందని వ్యాపారులు చెబుతున్నారు. వచ్చే నెలలో కార్తిక మాసం ముగియడం, క్రిస్మస్ పండుగ సీజన్ ప్రారంభం కానుండటంతో మాంసాహారానికి డిమాండ్.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ
ఆదివారం
29-11-2026
3



శ్రీ కోదండ రామాలయ అభివృద్ధికి లక్ష రూపాయల విరాళం

భక్తి భావంతో ముందుకొచ్చిన కొప్ప లక్ష్మీనారాయణ గౌడ్, పద్మ దంపతులు

దాతృత్వాన్ని అభినందించి సన్మానించిన ఆలయ కమిటీ సభ్యులు

క్రైమ్ మిర్రర్,నేరేడుచర్ల: నేరేడుచర్ల పట్టణంలోని శ్రీ కోదండ రామాలయ అభివృద్ధికి కొప్పు లక్ష్మీనారాయణ గౌడ్, పద్మ దంపతులు తమ వంతు సహకారంగా రూ.లక్ష (1,00,000) విరాళాన్ని ప్రకటించారు. ఆలయ అభివృద్ధి, ధార్మిక కార్యక్రమాల నిర్వహణకు తమ వంతు సహకారం అందించాలనే సకల్పంతో ఈ విరాళాన్ని అందించేందుకు ముందుకొచ్చారు. ఈ సందర్భంగా కొప్పు లక్ష్మీనారాయణ, పద్మ దంపతులతో పాటు వారి కుటుంబ సభ్యులను ఆలయ కమిటీ సభ్యులు అభినందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకొచ్చి విరాళాలు అందించడం అభినందనీయమని తెలిపారు. కొప్పు లక్ష్మీనారాయణ, పద్మ దంపతులకు, వారి కుటుంబ సభ్యులకు శ్రీ కోదండ రామచంద్ర స్వామి సంపూర్ణ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఆలయ అభివృద్ధికి దాతల సహకారం మరింత ప్రోత్సాహాన్నిస్తుందని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల మాజీ సర్పంచ్ కోదండ రామాలయం చైర్మన్ కొనతం సత్యనారాయణ రెడ్డి, పద్మ ఫర్టిలైజర్ మేనేజర్ లు రావులపల్లి ప్రసాద్ తాటికొండ వెంకట్ రెడ్డి, మాశెట్టి సైదయ్య కుక్కడుపు సైదులు గౌడ్ ,జెట్టి వెంకన్న ,గుండాసత్యనారాయణ,తాటికొండ వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హైడ్రా.. భూములనే కాదు ప్రాణాలు కూడా కాపాడుతుంది!

టెలిఫోన్ టవర్ ఎక్కి ఆత్మహత్యకు యత్నించిన అనంతపురం యువకుడు

గాంధీనగర్‌లో శుక్రవారం అర్ధరాత్రి చోటుచేసుకున్న హైడ్రామా

సమాచారం అందిన పది నిమిషాల్లోనే స్పాట్‌కు చేరిన హైడ్రా డీఆర్ఎఫ్

యువకుడితో మాటలు కలుపుతూనే టవర్ ఎక్కి సురక్షితంగా దించిన సిబ్బంది

రెస్క్యూ అనంతరం బాధితుడిని పోలీసులకు అప్పగించిన అధికారులు



హైదరాబాద్‌లోని గాంధీనగర్‌లో టెలిఫోన్ టవర్ ఎక్కి ఆత్మహత్యకు యత్నించిన ఓ యువకుడిని హైడ్రా (విపత్తు స్పందన దళం) సభ్యులు అత్యంత చాకచక్యంగా రక్షించారు. దోమలగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం అర్ధరాత్రి ఈ సంఘటన చోటుచేసుకుంది.అనంతపురం జిల్లాకు చెందిన భాషా (28) అనే యువకుడు గాంధీనగర్‌లో నివాసముంటూ ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్స్ పరీక్షలకు సిద్ధమవుతున్నాడు. కొంతకాలంగా పలు వ్యక్తిగత కారణాలతో తీవ్ర మనస్తాపానికి గురైన అతడు, తీవ్ర నిరాశతో ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకున్నాడు. ఇందులో భాగంగా శుక్రవారం రాత్రి గాంధీనగర్ పరిసరాల్లోని ఓ టెలిఫోన్ టవర్ పైకి ఎక్కాడు.గమనించిన స్థానికులు అతడిని శాంతింపజేసి, కిందకు దిగి రావాలని ఎంతగానో నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. అయినప్పటికీ భాషా వినకపోవడంతో, రాత్రి 11:20 గంటల సమయంలో స్థానికులు వెంటనే హైడ్రా కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే హైడ్రా డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ సిబ్బంది అప్రమత్తమై, కేవలం పది నిమిషాల వ్యవధిలోనే (రాత్రి 11:30 గంటలకు) ఘటనా స్థలానికి చేరుకున్నారు.డీఆర్ఎఫ్ సిబ్బంది అక్కడ తీవ్ర సంయమనంతో వ్యవహరించారు. యువకుడు ఎలాంటి అఘాయిత్యానికి పాల్పడకుండా ఉండేందుకు ఒకవైపు కింద నుంచి అతడితో మాటలు కలుపుతూ దృష్టి మళ్లించారు. అదే సమయంలో డీఆర్ఎఫ్ సూపర్ వైజర్ శ్రీనివాస్ నేతృత్వంలోని 15 మంది సభ్యుల రెస్క్యూ టీమ్, దోమలగూడ ఎస్సై శ్రీనివాస్‌తో కలిసి టవర్ పైకి ఎక్కారు. అత్యంత నైపుణ్యంతో యువకుడిని పట్టుకుని, ఎలాంటి ప్రమాదం జరగకుండా నెమ్మదిగా కిందకు దించారు.సుమారు అర్ధరాత్రి దాటిన తర్వాత యువకుడు సురక్షితంగా కిందకు చేరుకోవడంతో అధికారులు, స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. అనంతరం తదుపరి విచారణ, కౌన్సిలింగ్ నిమిత్తం యువకుడిని దోమలగూడ పోలీసులకు అప్పగించారు. సకాలంలో స్పందించి నిండు ప్రాణాన్ని కాపాడిన హైడ్రా డీఆర్ఎఫ్ బృందాన్ని, పోలీసులను స్థానికులు ప్రత్యేకంగా అభినందించారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
4 ఆదివారం 29-11-2026

మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



మందమర్రి టౌన్ నవంబర్ 28 క్రైమ్ మిర్రర్: మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అంబేద్కర్ ఆలోచనపరుల వేదిక నాయకులు జి. చందర్, సుందిల రాజయ్య పిలుపునిచ్చారు. శనివారం మందమర్రి పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో అంబేద్కర్ ఆలోచనపరుల వేదిక ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బ్రిటిష్ పాలన కాలంలోనే సమాజంలోని సాంఘిక దురాచారాలు, కులవివక్ష, అసమానతలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే అని కొనియాడారు. తన భార్య సావిత్రిబాయి పూలేకు విద్యాబోధన చేసి, ఆమెను దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్దిన ఘనత ఆయనదేనని తెలిపారు.పూలే దంపతులు కలిసి 1848లో బాలికల విద్య కోసం తొలి పాఠశాలను ప్రారంభించి మహిళా విద్యకు బాటలు వేశారని గుర్తుచేశారు. 1853లో వితంతువులు, అనాథల సంక్షేమం కోసం సేవా కార్యక్రమాలను ప్రారంభించారని పేర్కొన్నారు. సమాజంలో చైతన్యం తీసుకురావాలనే లక్ష్యంతో 1873లో సత్యశోధక్ సమాజాన్ని స్థాపించారని వివరించారు.విద్య ద్వారానే సమాజంలో విజ్ఞానం, విషయ పరిజ్ఞానం పెరుగుతాయని విశ్వసించిన పూలే దంపతులు విద్యావ్యాప్తికి విశేష కృషి చేశారని అన్నారు. అస్పృశ్యత, అంటరానితనం, కులవివక్ష, సామాజిక అసమానతల నిర్మూలన కోసం జీవితాంతం పోరాడారని తెలిపారు. దేశానికి పూలే దంపతులు అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.నేటి తరం యువత మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే వంటి మహనీయుల జీవిత చరిత్రలను అధ్యయనం చేసి వారి ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. విద్య, సామాజిక సమానత్వం, ప్రజా సంక్షేమం కోసం వారు చేసిన సేవలు ఎప్పటికీ ఆదర్శప్రాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం అధ్యక్షుడు సకినాల శంకర్, వివిధ సంఘాల నాయకులు రామ్, వెంకటేశ్వర్లు, మిట్టపల్లి బాబు, దాసరి రాజనర్సు, కనకం రవి, చిలుముల శ్రీనివాస్, చంద్రన్న తదితరులు పాల్గొన్నారు.



రహేజా మైండ్‌స్పేస్ లో అగ్నిప్రమాదం..

కూలింగ్ టవర్ పూర్తిగా దగ్ధం.....

క్రైమ్ మిర్రర్ మాదాపూర్: రహేజా మైండ్‌స్పేస్‌లోని బిల్డింగ్ నంబర్--1లో శనివారం అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. భవనం టెర్రస్‌పై ఉన్న కూలింగ్ టవర్ల సమీపంలో వెల్డింగ్ పనులు నిర్వహిస్తుండగా, వెల్డింగ్ నుంచి వెలువడిన నిప్పురవ్వలు, మంటల కారణంగా కూలింగ్ టవర్‌కు నిప్పంటుకుంది. దీంతో ఒక కూలింగ్ టవర్ పూర్తిగా దగ్ధమైంది. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది స్పందించి మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకొచ్చారు. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేవని పోలీసులు తెలిపారు.

మహాత్మా జ్యోతిరావు పూలేకు ఘన నివాళులు

పూలే చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించిన సర్పంచ్ ఎల్లయ్య



హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి నవంబర్ 28: అజ్ఞానపు చీకట్లను తొలగించి, విద్యా వెలుగులు నింపిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని హత్నూర సర్పంచ్ నల్లోల్ల ఎల్లయ్య కొనియాడారు. మండల కేంద్రమైన హత్నూర గ్రామపంచాయతీలో శనివారం మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి గ్రామ సర్పంచ్ ఎల్లయ్య పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి, సామాజిక సమానత్వానికి పూలే చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. విద్య ద్వారానే అణగారిన వర్గాల జీవితాల్లో మార్పు సాధ్యమని నమ్మి, మహిళా విద్యకు విశేష కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త అని కొనియాడారు. ఆత్మగౌరవం, సమానత్వం, విద్యా హక్కుల కోసం ఆయన సాగించిన పోరాటం నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చెక్క మానస రవీందర్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ మేరజ్, అంబేద్కర్ యూత్ మాజీ అధ్యక్షుడు పొట్లగళ్ల ప్రవీణ్, బేగరి బాలు, నల్లుల పోచయ్య, మన్నె దుర్గేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరినీ అక్షరాస్యులుగా చేయడమే పూలేకు ఇచ్చే గొప్ప నివాళి

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అర్జున్



సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి నవంబర్ 28: విద్య కొందరి సొత్తు కాదని, ప్రతి ఒక్కరికీ విద్య హక్కుగా అందాలని చాటిచెప్పిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిబా పూలే అని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అర్జున్ అన్నారు. మహాత్మా జ్యోతిబా పూలే వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ.. జయంతి, వర్ధంతి రోజుల్లో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం మాత్రమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి కాదన్నారు. పూలే కలలుగన్న ఉచిత, నిర్బంధ విద్యను ప్రతి ఒక్కరికీ అందించడంతోపాటు శాస్త్రీయ విద్యను సాధించడమే ఆ మహనీయుడికి ఇచ్చే ఘనమైన నివాళి అని పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రతి ఒక్కరికీ నాణ్యమైన విద్య అందుతోందా? అని ప్రశ్నించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యావ్యతిరేక విధానాలు, బడ్జెట్‌లో విద్యారంగానికి తగిన నిధులు కేటాయించకపోవడం వల్ల అందరికీ విద్య అందడం లేదని విమర్శించారు. విద్యను హక్కుగా సాధించుకునేందుకు పూలే వారసులుగా ప్రతి ఒక్కరూ పోరాడాలని పిలుపునిచ్చారు. నేటితరం విద్యార్థులు విద్యా ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాలని, ఇందుకు విద్యార్థి లోకం ఐక్యంగా కదలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్, నాయకురాలు శ్రావణి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఢిల్లీ ఓబిసి మహాధర్నాలో పాల్గొన్న ఇ ఎల్ వి భాస్కర్

2027 జనగణనలో ప్రత్యేక ఓబీసీ కాలమ్ ఏర్పాటు చేయాలి:

ఢిల్లీ రామ్‌లీలా మైదానంలో ఓబీసీ మహాధర్నా డిమాండ్



క్రైమ్ మిర్రర్, సంస్థాన్ నారాయణపురం:- దేశవ్యాప్తంగా ఉన్న ఓబీసీ హక్కుల సాధన కోసం శనివారం న్యూఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో 'చలో ఢిల్లీ' పేరుతో భారీ ఓబీసీ మహాధర్నా నిర్వహించబడింది.తెలంగాణ మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ పిలుపుమేరకు ఉమ్మడి నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం నుండి ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ ఇరగదిండ్ల భాస్కర్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ సభ్యులు యువత, మహిళలు,బీసీ సంఘాల నాయకులు ఈ మహా ధర్నా లో పాల్గొన్నారు.సందర్భంగా ఇ.ఎల్.వి. భాస్కర్ మాట్లాడుతూ, దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న ఓబీసీల న్యాయమైన హక్కుల సాధన కోసం సమగ్ర కులగణన అత్యంత అవసరమని పేర్కొన్నారు. 2027 జనగణనలో ప్రత్యేక ఓబీసీ కాలమ్‌తో పాటు ప్రతి కులానికి ప్రత్యేక కోడ్ కేటాయించడం ద్వారానే అసలైన లెక్కలు బయటకు వస్తాయని ఆయన స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే సానుకూలంగా స్పందించి, ఓబీసీల చిరకాల వాంఛను నెరవేర్చకపోతే దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ మహాధర్నాకు దేశవ్యాప్తంగా ఉన్న 60కి పైగా బీసీ సంఘాల వేలాది మంది ప్రతినిధులు పలు



రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నేతలు సంఘీభావం తెలిపారు. స్వరాజ్ ఇండియా నేత యోగేంద్ర యాదవ్, మహారాష్ట్ర కాంగ్రెస్ నేత విజయ్ వడెట్టివార్, ఆర్జేడీ ఎంపీ సంజయ్ యాదవ్, ఐఎన్ఎల్‌డీ నేత అభయ్ చౌతాలా సహా పలువురు నేతలు ఈ ఉద్యమానికి మద్దతుగా నిలిచి ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ఓబీసీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని నేతలు విజ్ఞప్తి చేశారు

బిఆర్ఎస్ యువ నాయకులపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి

బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి



కూకట్ పల్లి, నవంబర్ 28 (క్రైమ్ మిర్రర్) : ఆర్టీసీ క్రాస్ రోడ్డు లోని బావర్చి హోటల్ లో ఉద్యోగాల అంశంపై శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్న బీఆర్ఎస్ యువ నాయకులు మన్నె క్రిషాంక్, ముఠా జైసింహ, జగన్ పాటిమీది, దినేష్ చౌదరి, విష్ణువర్ధన్ రెడ్డి, హరీశ్ రెడ్డిలపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు బిఆర్టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నిరుద్యోగ యువతకు రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన అనంతరం ఆ హామీని అమలు చేయడంలో విఫలమయ్యారని ఆయన విమర్శించారు. నిరుద్యోగ యువత సమస్యలను ప్రజల దృష్టికి తీసుకెళ్లేందుకు రాహుల్ గాంధీ చిత్రపటంతో డిన్నర్ కార్యక్రమం నిర్వహించడం ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కులో భాగమని పేర్కొన్నారు. అలాంటి శాంతియుత నిరసనను సహించలేక యువ నాయకులపై దాడికి పాల్పడటం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు. ఈ ఘటనలో స్వయంగా ఒక రాజ్యసభ సభ్యుడే దాడికి నాయకత్వం వహించి, తన అనుచరులతో దాడి చేయించారనే ఆరోపణలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే గొంతుకలను భౌతిక దాడులతో అణచివేయాలని చూడటం సరైన విధానం కాదని కార్మిక నాయకుడు రవి స్పష్టం చేశారు. ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి, దాడికి పాల్పడిన వారితో పాటు దాడికి నాయకత్వం వహించిన వారిపై కూడా నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. బాధ్యులపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకొని, బాధిత యువ నాయకులకు న్యాయం చేయాలని కోరారు. ప్రశ్నించే గొంతుకలను దాడులతో అణచివేయలేరని, నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలపై సమాధానం చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని కార్మిక నాయకుడు రవి పేర్కొన్నారు.

బాలికల భద్రత, ఆరోగ్యంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం

బాల్య వివాహాలు, బాల కార్మికత్వం, డ్రగ్స్, సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన



క్రైమ్ మిర్రర్,సంస్థాన్ నారాయణపురం:- సంస్థాన్ నారాయణపురం: మండలంలోని తెలంగాణ గురుకుల ట్రైబల్ వెల్ఫేర్ బాలుర కళాశాలలో మహిళా, శిశు సంక్షేమ, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ, జస్ట్ రైట్స్ స్కోప్ ఎన్జీవో, షీ టీం ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా బాలికల విద్య, ఆరోగ్యం, భద్రత, బాల్య వివాహాల నిర్మూలన, మానవ అక్రమ రవాణా, బాల కార్మికత్వం, పోక్సో చట్టం, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, సైబర్ నేరాలు తదితర అంశాలపై విద్యార్థులకు వివరించారు. అత్యవసర సమయాల్లో ఉపయోగపడే హెల్ప్‌లైన్ నంబర్ల గురించి అవగాహన కల్పించారు.ప్రతి బాలికకు సమాన అవకాశాలు కల్పిస్తూ, సురక్షితమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయడానికి సమాజంలోని ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి అవగాహన కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు.అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులతో ప్రతిజ్ఞ చేయించడంతో పాటు టోల్‌ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్లకు సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఉమెన్ ఎంపవర్‌మెంట్ హబ్ ప్రతినిధి భార్గవి, కళాశాల ప్రిన్సిపాల్ సమత, సీహెచ్ సత్యనారాయణ, సీహెచ్ వెంకటనారాయణ, ఉపాధ్యాయ బృందం, షీ టీం తరఫున రవీందర్ రెడ్డి, షీ టీం సభ్యులు, స్కోప్ మండల కోఆర్డినేటర్ బి. నరసింహరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

బ్యూటిఫుల్ టెంపుల్ రామప్ప



వెంకటాపూర్ (రామప్ప), మెట్రో డిజిటల్ న్యూస్, నవంబర్ 28: బ్యూటిఫుల్ టెంపుల్ రామప్ప అని అమెరికాకు చెందిన క్రిష్టాఫా లోప్స్ అన్నారు. శనివారం మండలం లోని పాలంపేట గ్రామంలో గల యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు హరీష్ శర్మ, ఉమాశంకర్ వారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. వారికి టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ ఆలయ చరిత్ర, శిల్పకళ వైభవం, కాకతీయుల చరిత్ర గురించి వివరించారు. అనంతరం రామప్ప చెరువును సందర్శించి పర్యాటక శాఖ బోట్లలో బోటింగ్ చేశారు. వారి వెంట కార్యనిర్వహణాధికారి ఇమ్మడి భాస్కర్, టూరిస్ట్ పోలీసులు శ్రీనివాస్, దశరథ్ పురావస్తు, దేవాదాయ, టూరిజం శాఖల సిబ్బంది తదితరులు ఉన్నారు.

మన్సూరాబాద్‌లో భారీ దోపిడీ 3.20 కోట్ల నగదు అపహరణ!

ముసుగులు ధరించి ఇంట్లోకి చొరబడిన నలుగురు దుండగులు

మహిళల చేతులు కట్టేసి, నోటికి ప్లాస్టర్ వేసి చోరీ

ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో కలకలం

ఎల్బీనగర్ నవంబర్ 28 (క్రైమ్ మిర్రర్)ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో భారీ నగదు దోపిడీ జరి గిన సంఘటన కలకలం రేపింది. మన్సూరాబాద్‌లోని చందేశ్వర్ కాలనీలో గుర్తుతెలియని నలు గురు ముసుగు దుండగులు ఓ ఇంట్లోకి చొరబడి ఏకంగా రూ. 3. 20 కోట్ల నగదును దోచుకెళ్లారు.ఈ ఘటన శుక్రవారం మధ్యాహ్నం చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మాన్సూ రాబాద్ రోడ్ నంబర్ 2, చందేశ్వర్ కాలనీలోని ప్లాట్ నంబర్ 61లో సామా ప్రవీణ్ నివాసం ఉంటున్నా రు.ఆస్ట్రేలియా లో నివసిస్తున్న కొమ్మరవెల్లి సంపత్ కుమార్ రెడ్డికి చెందిన రూ.3. 20 కోట్ల నగదును భారత్ లో స్థిరాస్తి కొనుగోలు చేసేం దుకు బ్యాంకు ద్వారా ఆయన బా వమరిది కుంభం విజయ్ కుమార్ రెడ్డికి బదిలీ చేశారు. విజయ్ కు మార్ రెడ్డి బ్యాంకు నుంచి నగదు ను ఉపసంహరించుకుని సిద్ధంగా ఉంచుకున్నారు.ఈ క్రమంలో నవం బర్ 22న ఉదయంసుమారు 8.30 గంటలకు రూ.3.20 కోట్ల నగదును సామా ప్రవీణ్ ఇంట్లో భద్రత కోసం ఉంచారు.కుటుంబ సభ్యులు బంధువుల వివాహానికి వెళ్లనున్న నేపథ్యంలో నగదును అక్కడ భద్రపరిచినట్లు సమాచారం.ఈ నెల28న మధ్యాహ్నంసుమారు 2.30 గంటల సమయంలో నలు గురు గుర్తుతెలియని వ్యక్తులు ముఖాలకు ముసుగులు ధరించి ఇంట్లోకి ప్రవేశించారు.ఆసమయం లో ఇంట్లో ఉన్న సామా మనమ్మ (65),ఆమె కోడలు మౌనికను దుం డగులు అదుపులోకి తీసుకున్నా రు. ఇద్దరి చేతులను కట్టేసి,కేకలు వేయకుండా నోటికి ప్లాస్టర్ వేశారు. అనంతరం బెడ్‌రూమ్‌లోని బీరు వాను బలవంతంగా పగులగొట్టి అందులో ఉన్న రూ.3.20 కోట్ల నగదును అపహరించి అక్కడి నుంచి పరారయ్యారు.

సీసీ కెమెరాల ఆధారంగా దర్యాప్తు

ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పరిసర ప్రాంతాల్లోని సీసీటీవీ కెమెరాల ఫుటేజీని సేకరించి విశ్లేషిస్తున్నారు. నిందితులు ఏ మార్గంలో వచ్చారు, ఏ మార్గంలో పరారయ్యారు అనే కోణంలో ఆధారాలు సేకరిస్తూ వారి ఆచూకీ కోసం గాలిస్తున్నారు. అపహరించిన నగదును స్వాధీనం చేసుకునేందుకు పోలీసులు ప్రత్యే క చర్యలు చేపట్టారు.రూ.3.20 కోట్ల భారీ నగదు దోపిడీతో మాన్సూరాబాద్ ప్రాంతంలో తీవ్ర చర్చనీయాంశంగా మారిన ఈ ఘటన స్థానికంగా భయాందోళ నకు గురిచేసింది.

విద్యార్థుల్లో సృజనాత్మకతకు సైన్స్ ఫెయిర్ వేదిక

డిసెంబర్ 1 నుంచి 3 వరకు సంగారెడ్డిలో జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన--2026

విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి.. జిల్లా విద్యాశాఖ అధికారి రోహిణి



సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి నవంబర్ 28: విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనా దృక్పథాన్ని పెంపొందించడంతో పాటు, వారిలో దాగి ఉన్న సృజనాత్మకత, నూతన ఆవిష్కరణల ప్రతిభను వెలికితీసేందుకు జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన--2026 నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి రోహిణి తెలిపారు. ఈ ప్రదర్శనను విజయవంతం చేసేందుకు అన్ని కమిటీలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సంగారెడ్డి పట్టణంలోని సెయింట్ ఆంటోనీ, శాంతినగర్ పాఠశాలలో డిసెంబర్ 1 నుంచి 3వ తేదీ వరకు మూడు రోజుల పాటు నిర్వహించనున్న వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాట్లపై శనివారం 13 కమిటీల కన్వీనర్లు, కో-కన్వీనర్లు, సభ్యులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రోహిణి మాట్లాడుతూ.. ప్రతి కమిటీకి కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ముఖ్యంగా భోజనం, బాలికల వసతి, వేదిక, మీడియా కమిటీలు కీలక పాత్ర పోషించాలన్నారు. ప్రదర్శనలో పాల్గొనే విద్యార్థులకు నాణ్యమైన భోజనం, సురక్షితమైన వసతి, అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని, ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. సెయింట్ ఆంటోనీస్ విద్యాసంస్థల చైర్మన్ సాల్మన్ రెడ్డి మాట్లాడుతూ.. తమ పాఠశాలలో ప్రతి సంవత్సరం జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించడం ఆనందంగా, గర్వంగా ఉందన్నారు. విద్యార్థుల విద్యా, వైజ్ఞానిక ప్రతిభను ప్రోత్సహించేందుకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్నామని తెలిపారు. వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహణ కోసం వివిధ మండల విద్యాధికారులకు కమిటీల వారీగా బాధ్యతలు అప్పగించారు. సంగారెడ్డి మండల విద్యాధికారి విద్యాసాగర్‌కు స్టేజ్, క్రమశిక్షణ, భోజన కమిటీలు, కోహిర్ మండల విద్యాధికారి జాకీర్ హుస్సేన్‌కు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా కమిటీ, పుల్కల్ మండల విద్యాధికారికి ఆరోగ్యం, పరిశుభ్రత, నిర్వహణ, సహాయక కమిటీల బాధ్యతలు అప్పగించారు. కంది మండల విద్యాధికారి జోగప్పకు రిజిస్ట్రేషన్, ప్రదర్శన కమిటీలు, రాయికోడ్ మండల విద్యాధికారి నర్సింలుకు వేదిక, సాంస్కృతిక, ఆహ్వాన కమిటీల బాధ్యతలు కేటాయించారు.కమిటీలన్నీ పరస్పర సమన్వయంతో పనిచేసి వైజ్ఞానిక ప్రదర్శనను విజయవంతం చేయాలని రోహిణి సూచించారు. ఈ సమావేశంలో డీసీఈబీ కార్యదర్శి లింబాజీ, ఐదు మండలాల విద్యాధికారులు, జిల్లా సైన్స్ అధికారి సిద్ధారెడ్డి, 13 కమిటీల కన్వీనర్లు, కో-కన్వీనర్లు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్‌సైట్‌కు
కంటెంట్ రైటర్లు కావలెను
సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్‌డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్‌లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.

క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.

తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్‌పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.

న్యూస్ వెబ్‌సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.

స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.

సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.

సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

ఫ్రీలాన్స్ లేదా పార్ట్‌టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.

9393929595

వంద శాతం పిల్లలకు టీకాలు వేయాలి: డీఎంహెచ్ఓ నరేందర్ రాథోడ్

నస్పూర్ లోని ఉప కేంద్రంలో టీకాల కార్యక్రమం తనిఖీ

పిల్లలకు సకాలంలో టీకాలు వేయించాలని తల్లిదండ్రులకు సూచన



మంచిర్యాల నవంబర్ 28 (క్రైమ్ మిర్రర్) : జిల్లాలో ప్రతి చిన్నారికి నిర్ణీత సమయం లో అన్ని టీకాలు వేయించి, వంద శాతం లక్ష్యాన్ని సాధించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ వైద్య సిబ్బందిని ఆదేశిం చారు. శనివారం నస్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కృష్ణానగర్ కాలనీ ఉపకేంద్రంలో కొనసాగుతున్న టీకాల కార్యక్రమాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆశా కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి టీకాలు వేయించాల్సిన పిల్లల వివరాలు సేకరించాలని, టీకాలు వేసే తేదీలను తల్లిదండ్రులకు ముందుగానే తెలియజే యాలని సూచించారు. ఏ వ్యాధి నివారణ కు టీకా వేస్తున్నారో తల్లులకు వివరించాలన్నారు. టీకా వేసిన తేదీ, తదుపరి టీకా వేయాల్సిన తేదీని తల్లి, శిశు సంరక్షణ కార్డులో నమోదు చేయడంతో పాటు యూ-విన్ పోర్టల్‌లో వివరాలను ఎప్పటికప్పుడు పొందుపర చాలని చెప్పారు.టీకాలు వేసిన తర్వాత జ్వరం, దద్దుర్లు వంటి స్వల్ప సమస్యలు తలెత్తితే ఆశా కార్యకర్తలను సంప్రదించా లని తల్లిదండ్రులకు సూచించాలన్నారు. ప్రయాణ సమయంలోనూ టీకా కార్డును వెంట తీసుకెళ్లాలని చెప్పారు. క్షయ, పోలియో, కోరింత దగ్గు, ధనుర్వాతం, తట్టు, రుబెల్లా, న్యుమోనియా తదితర వ్యాధుల నుంచి చిన్నారులకు రక్షణ కల్పించడంలో టీకాలు కీలకమని పేర్కొన్నారు.నవజాత శిశువుల సంరక్షణపై తల్లులకు అవగాహన కల్పించాలన్నారు. పుట్టిన ఏడు రోజుల వరకు శిశువుకు స్నానం చేయించకుండా వెచ్చగా ఉంచాలని, అనారోగ్యంతో ఉన్నవారిని బిడ్డ దగ్గరకు రానివ్వకూడదని, బొడ్డుపై ఎలాంటి లేపనాలు రాయకూడదని సూచించారు. గర్భిణులకు ఆసుపత్రి ప్రసవాల ప్రాధాన్యం, ఐరన్ మాత్రల వాడకం, రక్తహీనత నివారణపై అవగాహన కల్పించాలని, అవసరమైన వైద్య పరీక్షలు చేయించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

జనగణనలో ఓబీసీ కాలమ్ చేర్చాలి

బీసీ హక్కుల కోసం ఢిల్లీలో డిసెంబర్ 14, 15 తేదీల్లో ఉద్యమం



క్రైమ్ మిర్రర్, యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:- రాబోయే జనగణనలో ఓబీసీలకు ప్రత్యేక కాలమ్ కేటాయించి, కులాలవారీ జనాభాను అధికారికంగా నమోదు చేయాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఐటీ కన్వీనర్ సూర్యతేజ అన్నెబోయిన డిమాండ్ చేశారు. ఈ డిమాండ్‌తో డిసెంబర్ 14, 15 తేదీల్లో ఢిల్లీలోని రాంలీలా మైదానంలో భారీ ఉద్యమ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. బీసీల జనాభా వివరాలు అందుబాటులో ఉంటేనే వారి సామాజిక, విద్యా, ఆర్థిక పరిస్థితులను అంచనా వేసి, తగిన విధానాలు రూపొందించేందుకు అవకాశం ఉంటుందన్నారు. విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో జనాభా నిష్పత్తికి అనుగుణంగా ప్రాతినిధ్యం కల్పించాల్సిన అవసరాన్ని ఈ ఉద్యమం ప్రధానంగా ప్రస్తావిస్తుందన్నారు. ఈ అంశాన్ని రాజకీయాలకు అతీతంగా సామాజిక న్యాయం, సమాన అవకాశాల కోణంలో చూడాలని సూచించారు. పార్టీలు, నాయకుల అభిమానాలకు అతీతంగా బీసీల హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ సంఘాలు, ప్రజాసంఘాలు, కుల సంఘాలు కూడా ఈ చర్చలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో స్కూల్ బచావో కార్యక్రమం



క్రైమ్ మిర్రర్,సంస్థాన్ నారాయణపురం:- యాదాద్రి భువనగిరి జిల్లా, సంస్థాన్ నారాయణపురం మండలం చిమిర్యాల గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ పిలుపు మేరకు స్కూల్ బచావో కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు విద్యార్థులతో నేరుగా మాట్లాడి పాఠశాలలో అందుతున్న మౌలిక సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు సరిపడా తరగతి గదులు, తాగునీరు, మరుగుదొడ్లు, నాణ్యమైన విద్య, పాఠ్యపుస్తకాలు, ఇతర అవసరమైన సదుపాయాలు పూర్తిస్థాయిలో అందుతున్నాయా అని వివరాలు తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని, ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించాలని, విద్యారంగంలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ఈ కార్యక్రమం ద్వారా డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమణి మేడం, నరేందర్ సార్, ఎస్ఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ సభ్యులు సూర్వి అరవింద్ గౌడ్,మండల కమిటీ సభ్యులు వేణు,రాజేష్,శివ,శ్రీను పాల్గొన్నారు.

క్రిస్మస్ కానుకగా చర్చిలకు రూ.30 మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం

నవంబర్ 30లోగా అర్హత కలిగిన చర్చిలు దరఖాస్తు చేసుకోవాలి -- వంటపాక జానకి యేసయ్య



కోదాడ నవంబర్ 28 క్రైమ్ మిర్రర్ : కోదాడ: క్రిస్మస్ పండుగను రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చర్చిలకు రూ.30 వేల చొప్పున ఆర్థిక సహాయం అందించనున్నట్లు క్రిస్టియన్ మాజీ కో-ఆప్షన్ సభ్యురాలు వంటపాక జానకి యేసయ్య తెలిపారు.క్రిస్మస్ పండుగ సందర్భంగా చర్చిలను రంగురంగుల విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించి, భక్తిశ్రద్ధలతో పండుగ వేడుకలను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించేందుకు ప్రభుత్వం ఈ ప్రత్యేక ఆర్థిక సహాయాన్ని అందిస్తోందని పేర్కొన్నారు.ఈ పథకం కింద అర్హత కలిగిన ప్రతి చర్చికి రూ.30,000 ఆర్థిక సహాయం అందించనున్నట్లు తెలిపారు. ఈ నిధులను సంబంధిత కార్పొరేషన్ ద్వారా మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు.కావున కోదాడ పట్టణంలోని అర్హత కలిగిన అన్ని చర్చిల పాస్టర్లు, సంఘ పెద్దలు ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఇందుకోసం అవసరమైన వివరాలతో 2026 నవంబర్ 30వ తేదీలోగా దరఖాస్తులు సమర్పించాలని సూచించారు.క్రిస్మస్ పండుగను ప్రతి చర్చిలో ఐక్యత, సోదరభావం, ఆధ్యాత్మిక వాతావరణంతో ఆనందంగా జరుపుకోవాలని వంటపాక జానకి యేసయ్య ఆకాంక్షించారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
6 ఆదివారం 29-11-2026



నేడు హెచ్ఎంటీ హిల్స్‌లో పద్మశాలి కార్తీక వన సమారాధన మహోత్సవం

నిజాంపేట్, నవంబర్ 28 (క్రైమ్ మిర్రర్): పద్మశాలి సద్భావన వెల్ఫేర్ సొసైటీ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం (నవంబర్ 29) పద్మశాలి కార్తీక వన సమారాధన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు కమిటీ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. కూకట్ పల్లి హెచ్ఎంటీ హిల్స్ ప్రగతి నగర్ రోడ్డులోని రామాలయం దగ్గర ఉదయం 10 గంటల నుండి ఈ వేడుకలు ప్రారంభమవుతాయని కమిటీ పేర్కొంది. పద్మశాలి కులబాంధవులందరూ కుటుంబ సమేతంగా పెద్ద సంఖ్యలో హాజరై ఈ కార్తీక వన సమారాధన మహోత్సవాన్ని విజయవంతం చేయాలని కమిటీ సభ్యులు కోరారు.

ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా భరోసా.. ఇందిరమ్మ బీమాతో ఆర్థిక రక్షణ

అర్హులైన ప్రతి ఒక్కరూ ఇందిరమ్మ జీవిత బీమానీ సద్వినియోగం చేసుకోవాలి, రెండో వార్డ్ కౌన్సిలర్ రాయపూడి కాటమరాజు



కోదాడ నవంబర్ 28 క్రైమ్ మిర్రర్ : కోదాడ పట్టణంలోని తమ్మర రెండో వార్డులో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రెండో వార్డు కౌన్సిలర్ రాయపూడి కాటంరాజు కార్యక్రమానికి నాయకత్వం వహించి, వార్డు ప్రజలకు ప్రభుత్వ బీమా పథకం ప్రాధాన్యతను వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో ఆర్థిక భరోసా కల్పిస్తుందని అన్నారు. కుటుంబ పెద్దకు అనుకోని ఆపద ఎదురైనప్పుడు ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా రూ.5 లక్షల బీమా రక్షణ కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు కలిగిన అర్హులైన వారు ఈ పథకంలో నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, ఎవరూ అవకాశాన్ని కోల్పోకుండా నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని కౌన్సిలర్ రాయపూడి కాటంరాజు కోరారు. వార్డు ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందేలా తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

ఎల్లమ్మబండలో నీటిని పొదుపుగా వాడాలని విద్యార్థుల ర్యాలీ



కూకట్ పల్లి, నవంబర్ 28 (క్రైమ్ మిర్రర్) : శేరిలింగంపల్లి నియోజక వర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధి ఎల్లమ్మ బండలో నీటి పొదుపుపై ఓ స్వచ్ఛంద సంస్థ ఏర్పాటుచేసిన రామకృష్ణ పాఠశాల విద్యార్థులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎల్‌నినో ప్రభావంతో కరువు పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని, ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వినియోగించాలని సూచించారు. జన్మభూమి కాలనీ బస్ స్టాప్ నుంచి దత్తాత్రేయ కాలనీ మీదుగా పిజెఆర్ నగర్ వరకు ప్లకార్డులు, కార్టూన్లతో ర్యాలీ నిర్వహించి మంచినీటిని వృథా చేయొద్దని ప్రజలకు సందేశమిచ్చారు. నీటిపై ప్రజలకు అవగాహన కల్పించిన స్కూల్ యజమాన్యాన్ని, ఉపాధ్యాయులను, విద్యార్థులను స్థానిక ప్రజలు ప్రత్యేకంగా అభినందిస్తున్నారు. ప్రిన్సిపల్ లావణ్య, ఉపాధ్యాయులు ఫాతిమా, శిరీష, స్వప్న, సవిత, అనిత, మమత, పి శిరీష తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిబంధనలను వెంటనే సడలించాలి!

750 చదరపు అడుగుల స్లాబ్ ఏరియా పరిమితిని ఎత్తివేయాలి

రెండో విడతలో నిజమైన నిరుపేదలకే ఇళ్ల కేటాయింపులు జరపాలి: పాగె రాజేష్ డిమాండ్





పలిమెల, నవంబర్ 28 (క్రైమ్ మిర్రర్): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో విధించిన కఠిన నిబంధనలను వెంటనే సడలించాలని ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం పలిమెల మండల అధ్యక్షుడు పాగె రాజేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముఖ్యంగా ఇంటి స్లాబ్ ఏరియా 750 చదరపు అడుగులకు మించకూడదనే నిబంధనను తొలగించాలని కోరారు. ఈ పరిమితి కారణంగా పేద లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాగె రాజేష్ మాట్లాడుతూ.. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఇళ్లు నిర్మించుకోవాలనుకునే పేద, మధ్యతరగతి కుటుంబాలకు 750 చదరపు అడుగుల స్లాబ్ ఏరియా పరిమితి ఆటంకంగా మారుతోందన్నారు. కుటుంబ సభ్యుల సంఖ్య, వారి అవసరాలకు అనుగుణంగా ఇల్లు నిర్మించుకునే వెసులుబాటు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

స్లాబ్ నిబంధనతో నిలిచిపోయిన నిర్మాణాలు

ప్రస్తుత నిబంధనల కారణంగా పలువురు లబ్ధిదారులు ఇంటి గోడల నిర్మాణం పూర్తి చేసుకున్నప్పటికీ స్లాబ్ వేసేందుకు ముందుకు రాలేకపోతున్నారని తెలిపారు. నిబంధనలపై స్పష్టత, సడలింపుల కోసం ఎదురుచూస్తూ కొందరు నిర్మాణ పనులను మధ్యలోనే నిలిపివేశారని పేర్కొన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి 750 చదరపు అడుగుల పరిమితిని తొలగిస్తే లబ్ధిదారులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసుకునే అవకాశం ఉంటుందని అన్నారు.

రెండో విడత కేటాయింపుల్లో పారదర్శకతకు ప్రాధాన్యం

త్వరలో చేపట్టనున్న ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత కేటాయింపుల్లో పూర్తి పారదర్శకత పాటించాలని పాగె రాజేష్ సూచించారు. రాజకీయ జోక్యానికి తావులేకుండా క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ చేపట్టి, నిజమైన అర్హత కలిగిన నిరుపేద కుటుంబాలనే గుర్తించి ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. అర్హులకు అన్యాయం జరగకుండా అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం లక్ష్యమని, ఆ లక్ష్యానికి ఆటంకంగా మారుతున్న నిబంధనలను సమీక్షించి లబ్ధిదారులకు అనుకూలమైన నిర్ణయాలు తీసుకోవాలని పాగె రాజేష్ కోరారు.

ఘనంగా మహాత్మాజ్యోతిరావు ఫూలే వర్ధంతి వేడుకలు..





రాజేంద్రనగర్‌లో విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి

గండిపేట్(క్రైమ్ మిర్రర్): రాజేంద్రనగర్ జూనియర్ కాలేజ్ ఆవరణలో శనివారం మహాత్మాజ్యోతిరావు ఫూలే 136వ వర్ధంతిని పురస్కరించుకుని బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఇన్చార్జి పి.కార్తీక్ రెడ్డి ఆయన విగ్రహానికి నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ... మహాత్మా జ్యోతిరావు ఫూలే సమాజంలోని అసమానతలను రూపుమాపేందుకు ఎన్నో ఉద్యమాలు చేపట్టారని కొనియాడారు.విద్య,సామాజిక సమానత్వం,అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు.ఆయన చేపట్టిన సంఘ సంస్కరణలు సమాజంలో గొప్ప మార్పులకు నాంది పలికాయని అన్నారు. ఫూలే రచించిన 'గులాంగిరి' పుస్తకం ద్వారా సమాజంలోని వివక్ష, అసమానతలను ప్రజలకు వివరించారని తెలిపారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టి ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్, అత్తాపూర్ సర్కిల్ల బీఆర్ఎస్ ఇన్చార్జ్ కోలన్ సుభాష్ రెడ్డి, సీనియర్ నాయకులు శీలం తిరుపతిరెడ్డి,హైదర్ గూడ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు నరేందర్ రావు, పచ్చ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



హసన్ నగర్ బస్తీ రహదారిని కాపాడాలని పి. కార్తీక్ రెడ్డి ధర్నా..

శాస్త్రిపురం డివిజన్ హసన్ నగర్‌లో జరుగుతున్న బ్రిడ్జి నిర్మాణ పనుల నేపథ్యంలో ప్రజలు వినియోగిస్తున్న పాత రహదారిని మూసివేసి,సబ్ బ్రిడ్జి నుంచి బస్తీకి వెళ్లే రహదారి లేకుండా చేసే ప్రయత్నాలను బీఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి పి.కార్తీక్ రెడ్డి ధర్నా నిర్వహించారు.ఈ ధర్నాలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సుభాష్ రెడ్డి, శీలంతిరుపతి రెడ్డి, సులేమాన్ నగర్ డివిజన్ అధ్యక్షులు మొహమ్మద్ జహీరుద్దీన్,శాస్త్రిపురం డివిజన్ అధ్యక్షులు ముక్రమ్,కాటేదాన్ డివిజన్ అధ్యక్షులు గుమ్మడి కుమార్,రఘుయాదవ్, తదితర బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



గండిపేట్(క్రైమ్ మిర్రర్): మహాత్మా జ్యోతిరావు ఫూలే వర్ధంతి సందర్భంగా రాజేంద్రనగర్‌లో ఆయన విగ్రహానికి బీఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహాత్మా జ్యోతిరావు ఫూలే సమాజ సంస్కరణ కోసం చేసిన పోరాటం, అందించిన సేవలను స్మరించుకున్నారు. కుల వివక్ష, సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా పోరాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికి, విద్యా వ్యాప్తికి, మహిళా సాధికారతకు జ్యోతిరావు ఫూలే చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం అనే ఆశయాలతో ఆయన సాగించిన ఉద్యమం నేటి సమాజానికి కూడా మార్గదర్శకమని కొనియాడారు. మహాత్మా జ్యోతిరావు ఫూలే ఆశయాలను కొనసాగిస్తూ సమాన హక్కులు, విద్య, సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అత్తాపూర్ సర్కిల్ బిఆర్ఎస్ ఇంచార్జ్ కొలాన్ సుభాష్ రెడ్డి, హైదర్ గూడ బిఆర్ఎస్ అధ్యక్షులు నరేందర్ రావు, పచ్చ శ్రీనివాస్, మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు గుమ్మడి కుమార్, నోముల రాము యాదవ్, జయ ప్రకాష్, శీలం తిరుపతిరెడ్డి, అశోక్ కుమార్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు....

గోద్రెజ్ ప్రాపర్టీస్ నిర్మాణ బ్లాస్టింగ్ కారణంగా 4వ ఫేజ్ నివాసితుల భయాందోళనలు

సమస్యలపై కూకట్‌పల్లి జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేసిన: జనసేన నాయకులు





కూకట్ పల్లి, నవంబర్ 28 (క్రైమ్ మిర్రర్) : కూకట్ పల్లి నియోజకవర్గం, కెపిహెచ్‌బి 4వ ఫేజ్‌లో గోద్రెజ్ ప్రాపర్టీస్ నిర్మాణ పనుల్లో భాగంగా నిర్వహిస్తున్న బ్లాస్టింగ్ వల్ల తాము పడుతున్న ఇబ్బందులను స్థానిక ప్రజలు జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర జాయినింగ్ కమిటీ కన్వీనర్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలో ప్రేమ కుమార్ సూచనల మేరకు జనసేన పార్టీ నాయకులు కూకట్‌పల్లి జోనల్ కమిషనర మయాంక్ సింగ్ ని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు కెపిహెచ్‌బి 4వ ఫేజ్ నివాసితులు బ్లాస్టింగ్ సమయంలో భవనాలకు అధిక ప్రకంపనలన, శబ్ద కాలుష్యం వలన రాత్రిపూట చిన్నారులు, వృద్ధులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని , దుమ్ము, ధూళితో శ్వాస సమస్యలు వస్తున్నాయని కమిషనర్ కి వివరించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమస్యపై తక్షణమే స్పందించిన కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ మయాంక్ సింగ్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులుని, అసిస్టెంట్ కమిషనర్ రమణని గోద్రెజ్ ప్రాపర్టీస్ అపార్ట్మెంట్ నిర్మిస్తున్న ప్రదేశానికి ఇన్స్పెక్షన్ చేయమని ఆదేశించడం తో కమిషనర్ ఆదేశాల మేరకు ఇరువురు అధికారులు బ్లాస్టింగ్ చేస్తున ప్రాంగణానికి వచ్చి అక్కడున్న ప్రజలు ఎదురుకుంటున్న సమస్యల వివరాలను జనసేన నాయకులతో చర్చించి, అనంతరం నిర్మాణ నిర్వహకులతో చర్చించి త్వరలో స్థానికులు ప్రజల సమస్యల పరిష్కారం తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొల్లా శంకర్, ఆళ్ల నరేంద్ర ,పోలెబోయిన శ్రీనివాస్, గోవిందా, నీరజ్ తదితరులు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
ఆదివారం 29-11-2026
7

పేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఆర్థిక భరోసా

ఆరుగురు లబ్ధిదారులకు రూ.2.47 లక్షల విలువైన చెక్కుల పంపిణీ

వైద్య చికిత్సల కోసం ఇబ్బందులు పడుతున్న నిరుపేదలకు ప్రభుత్వ అండ -- బండి రమేష్



కూకట్ పల్లి, నవంబర్ 28 (క్రైమ్ మిర్రర్) : ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు అండగా నిలుస్తూ, అనారోగ్య సమస్యలతో వైద్య చికిత్సలు చేయించు కోలేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేదల కు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పిస్తోందని టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ అన్నారు. పేద ప్రజలకు వైద్య సహాయం అందించడం, ఆపద సమయంలో బాధిత కుటుంబాలకు అండగా నిలవడం ప్రభుత్వ సామాజిక బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం కూకట్‌పల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం హేమదుర్గ భవన్‌లో బండి రమేష్ చేతుల మీదుగా ముఖ్యమంత్రి సహాయ నిధికి మంజూరైన చెక్కులను ఆరుగురు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మొత్తం రూ. 2,47,000 విలువైన చెక్కులను అందజేసి బాధిత కుటుంబాలకు ఆర్థికంగా ఊరట కల్పించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పేదలు, నిరుపేదలు, మధ్యతరగతి కుటుంబాల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ పాలన సాగిస్తోందని తెలిపారు. ముఖ్యంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందాల్సిన పరిస్థితుల్లో ఆర్థిక స్థోమత లేక ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగకరంగా మారిందన్నారు. అర్హులైన బాధితులు దరఖాస్తు చేసుకుంటే వారి పరిస్థితులను పరిశీలించి వైద్య చికిత్సలకు అవసరమైన ఆర్థిక సహాయం అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వివరించారు. ఒక కుటుంబంలో ఎవరైనా తీవ్రమైన అనారోగ్యానికి గురైతే ఆ కుటుంబం ఆర్థికంగా కుదేలయ్యే పరిస్థితి ఏర్పడుతుందని, అలాంటి సమయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అందే సాయం బాధితులకు ఎంతో ధైర్యాన్ని, భరోసాను కల్పిస్తుందని అన్నారు. ప్ర్ జల ఆరోగ్యం, సంక్షేమం పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని, కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధి లో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా తన వంతు కృషి కొనసాగిస్తానని హామీ ఇచ్చారు.

ఆరుగురు లబ్ధిదారులకు ఆర్థిక సహాయం వివరాలు

బాలానగర్ డివిజన్ దిల్‌కుష్‌నగర్‌కు చెందిన మొహమ్మద్ మతీన్‌కు రూ. 47,500,. బాలానగర్ డివిజన్ రాజు కాలనీకి చెందిన పోత రాజుకు రూ. 60,000., ఫతేనగర్ డివిజన్‌కు చెందిన మద్దూరి పృథ్వీరాజ్‌కు రూ. 16,000., కేపీహెచ్‌బీ కాలనీకి చెందిన బడిగ రవిచంద్రశేఖర్‌కు రూ. 60,000, ఫతేనగర్‌కు చెందిన గంగు పద్మావతికి రూ. 31,000. కూకట్‌పల్లికి చెందిన కే.ఎస్. సుమేష్‌కు రూ. 32,500. ఈ విధంగా ఆరుగురు లబ్ధిదారులకు కలిపి రూ. 2,47,000 విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మయ్య, తూము వేణు, తూము వినయ్, జున్ను పాషా, మధురి రాము, క్రాంతి, శంకర్, మేఘనా, శ్రావణ్, రాజ్‌కుమార్, చారి తదితరులు పాల్గొన్నారు. లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందించడంపై వారు సంతోషం వ్యక్తం చేస్తూ, పేద కుటుంబాలకు ప్రభుత్వ సహాయ కార్యక్రమాలు మరింతగా చేరువ కావాలని ఆకాంక్షించారు.

ఘనంగా మోండో స్కోలార్ట్స్ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు

చిన్నారులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా ముందుకు సాగాలి

మాకినేని యాకనారాయణ (వినోద్)



కూకట్ పల్లి, నవంబర్ 28 (క్రైమ్ మిర్రర్) : కూకట్ పల్లి నియోజకవర్గం, వసంత్ నగర్ డివిజన్ పరిధిలోని గోపాల్ నగర్ సొసైటీలో ఉన్న మోండో స్కోలార్ట్స్ -- అంతర్జాతీయ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన వసంత్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాకినేని యాకనారాయణ (వినోద్) రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం ముఖ్య అతిథులను శాలువాలతో ఘనంగా సత్కరించి, పర్యావరణ పరిరక్షణకు ప్రతీకగా మొక్కలను జ్ఞాపికల రూపంలో అందజేసింది. అనంతరం ముఖ్య అతిథి మాకినేని యాకనారాయణ (వినోద్) మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తుకు పునాది వేసే బాల్యదశలోనే నాణ్యమైన విద్య, క్రమశిక్షణ, నైతిక విలువలు అలవర్చడం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో చిన్నారులకు ఆధునిక విద్యాబోధనతో పాటు సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, సామాజిక బాధ్యత వంటి లక్షణాలను పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ పాఠశాల మరింత అభివృద్ధి సాధించి, విద్యార్థులను విద్యావంతులుగా తీర్చిదిద్దడంతో పాటు సమాజానికి ఉపయోగపడే ఉత్తమ పౌరులుగా తయారు చేయాలని ఆకాంక్షించారు. స్థానిక ప్రాంతంలోని చిన్నారులకు నాణ్యమైన విద్యను అందించడంలో పాఠశాల మరింత ముందుకు సాగాలని కోరుతూ యాజమాన్యానికి వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వాహకులు 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించిన ప్రవేశాలు ప్రారంభమైనట్లు వెల్లడించారు. చిన్నారులకు మెరుగైన విద్యాబోధన అందించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వసంత్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కిలారు శ్రీనివాస్ బాబు, చావా శ్రీనివాస్, రామారావు, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు, పలువురు స్థానిక ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

మోకిలా ప్లాట్ల ఈ-వేలానికి కొనుగోలుదారుల నుంచి విశేష స్పందన

61 ఓపెన్ ప్లాట్ల విక్రయానికి హెచ్ఎండీఏ ప్రీ-బిడ్ సమావేశం.. .. - డిసెంబర్ 15న ఈ-వేలం





హైదరాబాద్(క్రైమ్ మిర్రర్): మోకిలా లేఅవుట్‌లోని ఓపెన్ ప్లాట్ల ఈ-వేలానికి కొనుగోలుదారుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. హైదరాబాద్ మహానగర అభివృద్ధి సంస్థ (హెచ్ఎండీఏ) ఆధ్వర్యంలో మోకిలా లేఅవుట్ ఫేజ్--ఎలోని సర్వే నంబర్ 96/పి పరిధిలో ఉన్న 61 ఓపెన్ ప్లాట్ల విక్రయానికి సంబంధించి శనివారం ప్రీ-బిడ్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పలువురు ఆసక్తిగల కొనుగోలుదారులు హాజరై ప్లాట్ల వివరాలు, వేలం ప్రక్రియపై సమాచారం తెలుసుకున్నారు. సమావేశంలో మోకిలా లేఅవుట్ ప్రత్యేకతలు, భౌగోళిక అనుకూలతలు, వ్యూహాత్మక రవాణా అనుసంధాన సౌకర్యాలు, పరిసర ప్రాంతాల్లో అభివృద్ధి చెందుతున్న మౌలిక సదుపాయాల గురించి కేపీఎంజీ ట్రాన్సాక్షన్ అడ్వైజర్స్ ప్రతినిధులు వివరించారు. ఎంఎస్‌టీసీ అధికారులు ఈ-వేలంలో పాల్గొనేందుకు అవసరమైన ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, బిడ్డింగ్ విధానాలను తెలియజేశారు. కొనుగోలుదారులు అడిగిన ప్రశ్నలకు హెచ్ఎండీఏ అధికారులు సమాధానాలిస్తూ ప్లాట్లలో అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలు, ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (ఈఎండీ) చెల్లింపు, రిజిస్ట్రేషన్ ప్రక్రియ, వర్తించే అభివృద్ధి నిబంధనలపై స్పష్టతనిచ్చారు. మోకిలా ఫేజ్--5లోని 61 ఓపెన్ ప్లాట్లకు ఈ-వేలం 2026 డిసెంబర్ 15న రెండు విడతలుగా నిర్వహించనున్నారు. మొదటి విడత ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు, రెండో విడత మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు కొనసాగుతుంది. వేలంలో పాల్గొనాలనుకునే వారు రిజిస్ట్రేషన్ పూర్తి చేసి, ఈఎండీ చెల్లించేందుకు చివరి గడువు డిసెంబర్ 14గా హెచ్ఎండీఏ ప్రకటించింది. ఈ-వేలానికి సంబంధించిన పూర్తి వివరాలు, నిబంధనలు, రిజిస్ట్రేషన్ విధానం తెలుసుకోవాలనుకునే ఆసక్తిగల కొనుగోలుదారులు హెచ్ఎండీఏ అధికారిక వెబ్‌సైట్ www.hmda.gov.inqT సందర్శించవచ్చు. మరిన్ని వివరాల కోసం 7416835522 హెల్ప్‌లైన్ నంబర్‌ను సంప్రదించాలని అధికారులు సూచించారు.



మహాత్మా జ్యోతిరావు పూలేకు రాపోలు సత్తయ్య ఘన నివాళి

గండిపేట(క్రైమ్ మిర్రర్): సామాజిక అసమానతలు, కుల వివక్షకు వ్యతిరేకంగా తన జీవితాంతం పోరాడిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే అని రాపోలు సత్తయ్య కొనియాడారు. మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళులర్పిస్తూ సత్తయ్య ఈ సందేశాన్ని విడుదల చేశారు. అక్షరాన్ని ఆయుధంగా, విద్యను విముక్తికి మార్గంగా భావించి సమాజంలో సమూల మార్పు కోసం కృషి చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని పేర్కొన్నారు. కుల, మత, వర్గ వివక్షలకు వ్యతిరేకంగా పోరాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికి తన జీవితాన్ని అంకితం చేశారని గుర్తుచేశారు. ముఖ్యంగా విద్యా వ్యాప్తి, మహిళా సాధికారత, సమాన హక్కుల కోసం ఆయన చేసిన కృషి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు, నాణ్యమైన విద్య, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం అందినప్పుడే మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలు నెరవేరుతాయని, అదే ఆయనకు మనం అందించే నిజమైన నివాళి అని రాపోలు సత్తయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆ మహనీయునికి వినమ్రంగా నివాళులర్పించారు.



బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషి చేసిన వ్యక్తి మహాత్మా జ్యోతిరావు పూలే

మాజీ కార్పొరేటర్లు తూము శ్రావణ్ కుమార్, పగడాల బాబు రావు

కూకట్ పల్లి, నవంబర్ 28 (క్రైమ్ మిర్రర్) : మహాత్మా జ్యోతిరావు ఫూలే వర్ధంతి సందర్భంగా మూసాపేట్ ఆంజనేయ నగర్ చౌరస్తాలో బి.సి వికాస సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మూసాపేట్ మాజీ కార్పొరేటర్లు తూము శ్రావణ్ కుమార్, పగడాల బాబు రావు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి, మహిళా విద్యాభివృద్ధికి, కుల నిర్మూలనకు జ్యోతిరావు ఫూలే చేసిన కృషి ఎప్పటికీ చిరస్మరణీయమని వారు కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బాశెట్టి నర్సింగ్ రావు, జిల్లా గోపాల్, తుకారాం, యాదిలాల్, చెరుకు సత్యనారాయణ, ప్రకాష్, అశోక్, సత్యనారాయణ, హారతి తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థిక స్వావలంబనకు 'వీవో' భవనాలు వేదిక

దొనబండలో నూతన భవన నిర్మాణానికి ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు భూమిపూజ



హుజూర్‌నగర్, నవంబర్ 28 (క్రైమ్ మిర్రర్): మహిళా సంఘాల బలోపేతం, గ్రామీణ మహిళల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు అన్నారు. హుజూర్‌నగర్ మండలం దొనబండ గ్రామంలో మహిళా సంఘాల కార్యకలాపాల కోసం నిర్మించనున్న గ్రామ సంఘం (వీవో) భవనానికి అదనపు కలెక్టర్ చంద్రయ్య, డీఆర్డీఓ కిషన్‌లతో కలిసి శనివారం ఆయన భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తోందన్నారు. సంఘాల కార్యకలాపాలు సమర్థంగా సాగేందుకు మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యమిస్తున్నట్లు చెప్పారు. గ్రామీణ మహిళల ఆత్మగౌరవానికి ఈ భవనాలు అండగా నిలుస్తాయని పేర్కొన్నారు. భవనం అందుబాటులోకి వస్తే సమావేశాలు, పొదుపు, వివిధ శిక్షణ కార్యక్రమాల నిర్వహణకు ఎంతో వెసులుబాటు కలుగుతుందన్నారు. మహిళలు సంఘటితంగా ఆర్థిక స్వావలంబన సాధించేందుకు ఇది వేదికగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో సుమన్, తహసీల్దార్ పుష్పలత, మంచిర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ రామగిరి బానేష్, వైస్ చైర్మన్ జాలే రాయలింగు, సింగిల్ విండో ఛైర్మన్లు రాజేశ్వరరావు, తోట రవి, స్థానిక సర్పంచి బేతు రమాదేవి, నాయకులు తనుగుల సత్యం గౌడ్, రేవెల్లి ప్రసాద్, గూడ అంజి, కోట నవీన్ గౌడ్, జాడి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

మహాత్మా జ్యోతిరావు పూలేకు టీడీపీ నేత విజయకుమార్ నేత ఘన నివాళి

గండిపేట(క్రైమ్ మిర్రర్): మహాత్మా జ్యోతిరావు పూలే గొప్ప సంఘ సంస్కర్త అని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌కు చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు ఉస్కెమురి విజయకుమార్ నేత కొనియాడారు. పూలే వర్ధంతి సందర్భంగా ఆయనకు వినమ్ర నివాళులర్పిస్తూ, సమాజంలో సమానత్వం కోసం పూలే చేసిన పోరాటాన్ని స్మరించుకున్నారు. అక్షరాన్ని ఆయుధంగా, విద్యను విముక్తికి మార్గంగా భావించి సామాజిక మార్పు కోసం జీవితాంతం కృషి చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని విజయకుమార్ పేర్కొన్నారు. కుల, మత, వర్గ వివక్షలకు వ్యతిరేకంగా పోరాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికి తన జీవితాన్ని అంకితం చేశారని తెలిపారు. ముఖ్యంగా విద్యా వ్యాప్తి, మహిళా సాధికారత, సమాన హక్కుల సాధన కోసం ఆయన చేసిన కృషి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు, నాణ్యమైన విద్య, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం అందినప్పుడే మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలకు నిజమైన గౌరవం లభిస్తుందని విజయకుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆ మహనీయునికి ఘనంగా నివాళులర్పించారు.



క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
8 ఆదివారం 29-11-2026



మహాత్మా జ్యోతిరావు ఫూలేకు పోయిల జీవన్ దాస్ ఘన నివాళి

రాజేంద్రనగర్‌లో విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన మహనీయుల జయంతుల ఉత్సవ కమిటీ నాయకులు

గండిపేట(క్రైమ్ మిర్రర్): సామాజిక సమానత్వం, విద్యా వ్యాప్తి, మహిళా సాధికారత కోసం జీవితాంతం పోరాడిన మహాత్మా జ్యోతిరావు ఫూలే సేవలు చిరస్మరణీయమని మహనీయుల జయంతుల ఉత్సవ కమిటీ రాజేంద్రనగర్ సర్కిల్ వ్యవస్థాపక అధ్యక్షుడు పోయిల జీవన్ దాస్ అన్నారు. మహాత్మా జ్యోతిరావు ఫూలే వర్ధంతి సందర్భంగా రాజేంద్రనగర్‌లోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జీవన్ దాస్ మాట్లాడుతూ, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం, కుల వివక్ష నిర్మూలన కోసం, మహిళలకు విద్య అందించేందుకు జ్యోతిరావు ఫూలే చేసిన కృషి భారత సామాజిక చరిత్రలో ఒక గొప్ప మైలురాయిగా నిలిచిపోయిందని కొనియాడారు. విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని చాటిచెప్పిన మహనీయుడు ఫూలే అని పేర్కొన్నారు. మహాత్మా జ్యోతిరావు ఫూలే ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని, సమానత్వం, విద్య, సామాజిక న్యాయం సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అణగారిన వర్గాలకు సమాన హక్కులు, మహిళలకు విద్యా అవకాశాలు కల్పించడమే ఫూలేకు అందించే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ మాజీ అధ్యక్షుడు ఎడ్లకాడి సూర్యం, చంద్రశేఖర్, కవ్వగూడెం జనార్దన్, అనిల్ కుమార్ తదితరులు పాల్గొని మహాత్మా జ్యోతిరావు ఫూలేకు ఘన నివాళులర్పించారు.

ఏఐటీయూసీ జాతీయ నాయకుడిగా ఎన్నికైన పానుగంటి పర్వతాలకు ఘన సన్మానం



గండిపేటక్రైమ్ మిర్రర్: ఏఐటీయూసీ జాతీయ నాయకుడిగా ఎన్నికైన పానుగంటి పర్వతాలను సీపీఐ శంషాబాద్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. బెంగళూరులో నవంబర్ 22 నుంచి 26 వరకు జరిగిన ఏఐటీయూసీ 43వ జాతీయ మహాసభల్లో పానుగంటి పర్వతాలను జాతీయ నాయకుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ నేపథ్యంలో శంషాబాద్‌లో పార్టీ నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు మాట్లాడుతూ.. కార్మికుల హక్కుల పరిరక్షణ, వారి సంక్షేమం కోసం నిరంతరం పోరాడుతున్న పానుగంటి పర్వతాలకు జాతీయ స్థాయిలో నాయకత్వ బాధ్యతలు దక్కడం అభినందనీయమని పేర్కొన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం, సంఘటిత ఉద్యమాల బలోపేతం కోసం ఆయన మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ సన్మాన కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆర్. యాదగిరి, మండల పార్టీ కార్యదర్శి నర్రా గిరి, హ్యూమన్ రైట్స్ కమిటీ నేషనల్ సెక్రటరీ మొర కార్తీక్ రెడ్డి, రైతు సంఘం నాయకుడు శివారెడ్డి, ఏఐటీయూసీ నాయకులు ప్రవీణ్ గౌడ్, శ్రీను, బక్కయ్య, నరేందర్, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటు బాధితులకు సీపీఆర్‌తో ప్రాణరక్షణ

నెక్నంపూర్ మహాత్మాగాంధీ పార్కులో అవగాహన కార్యక్రమం

ఉచితంగా బీపీ, మధుమేహ పరీక్షలు



గండిపేట(క్రైమ్ మిర్రర్): నేటి జీవనశైలిలో గుండెపోటు వంటి అత్యవసర ఆరోగ్య సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో, ప్రాణాలను కాపాడే ప్రాథమిక వైద్య విధానాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు నెక్నంపూర్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. లలితా క్లినిక్ డాక్టర్ రాజేశ్వర్ ప్రసాద్ ఆధ్వర్యంలో, ది సిటీజన్స్ కౌన్సిల్ సహకారంతో శనివారం నెక్నంపూర్ డివిజన్ పరిధిలోని మహాత్మాగాంధీ పార్కులో కార్డియో పల్మనరీ రిససిటేషన్ (సీపీఆర్) అవగాహన కార్యక్రమంతో పాటు రక్తపోటు, మధుమేహ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా గుండెపోటు ఎలా సంభవిస్తుంది, దాని లక్షణాలను ఎలా గుర్తించాలి, అత్యవసర సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నిర్వాహకులు వివరించారు. గుండె కండరాలకు రక్తాన్ని సరఫరా చేసే కరోనరీ ధమనుల్లో కొవ్వు పేరుకుపోవడం లేదా రక్తం గడ్డకట్టడం వల్ల రక్తప్రసరణకు ఆటంకం ఏర్పడి గుండెపోటు సంభవించవచ్చని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో తక్షణ వైద్య సహాయం అందించడం అత్యంత కీలకమని పేర్కొన్నారు. గుండె కొట్టుకోవడం ఆగిపోయినప్పుడు లేదా బాధితుడు శ్వాస తీసుకోలేని పరిస్థితి ఏర్పడినప్పుడు వైద్య సాయం అందే వరకు మెదడు, ఇతర ముఖ్యమైన అవయవాలకు ఆక్సిజన్‌తో కూడిన రక్తప్రసరణ కొనసాగించేందుకు సీపీఆర్ ఎంతగానో ఉపయోగపడుతుందని వివరించారు. ఈ ప్రక్రియను ఎలా నిర్వహించాలి, అత్యవసర సమయంలో బాధితుడికి ఎలా సహాయం అందించాలనే అంశాలను ప్రత్యక్ష ప్రదర్శన ద్వారా తెలియజేశారు. కార్యక్రమంలో స్థానిక గర్వ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, సీతారాం ధూళిపాళ, ఉపేంద్రనాథ్ రెడ్డి, అందే లక్ష్మణ్ రావు, షేక్ ఆరిఫ్, సుమనళిని, నరేష్, ప్రదీప్, హరినాథ్ రెడ్డి, శ్రీనివాస్ తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు. ప్రజలు ఆరోగ్యంపై శ్రద్ధ వహించడంతో పాటు అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలు కాపాడే ప్రాథమిక వైద్య పరిజ్ఞానాన్ని ప్రతి ఒక్కరూ నేర్చుకోవాలని నిర్వాహకులు సూచించారు.

మహాత్మా జ్యోతిరావు ఫూలే వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ నాయకుల ఘన నివాళులు



గండిపేటక్రైమ్ మిర్రర్: మాజిక అసమానతలు, కుల వివక్ష, అంటరానితనం, మూఢనమ్మకాలు, మహిళలపై వివక్షకు వ్యతిరేకంగా జీవితాంతం పోరాడిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు ఫూలే అని రాజేంద్రనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పడమటి శ్రీధర్ రెడ్డి అన్నారు. మహాత్మా జ్యోతిరావు ఫూలే వర్ధంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పడమటి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ.. మహిళలకు విద్య అవసరం లేదని సమాజం భావించిన రోజుల్లోనే ఆ ఆలోచనలను ధైర్యంగా ఎదుర్కొని మహిళా విద్యకు మహాత్మా జ్యోతిరావు ఫూలే బాటలు వేశారని గుర్తుచేశారు. తన సతీమణి సావిత్రిబాయి ఫూలేను విద్యావంతురాలిగా తీర్చిదిద్ది, ఆమెతో కలిసి బాలికల కోసం పాఠశాలలను ప్రారంభించడం ద్వారా మహిళా విద్యకు నూతన దిశానిర్దేశం చేశారని కొనియాడారు. ఆడపిల్ల చదువుకుంటే ఒక కుటుంబం అభివృద్ధి చెందుతుందని, కుటుంబాల అభివృద్ధితో సమాజం ప్రగతి సాధిస్తుందనే గొప్ప ఆలోచనను ఫూలే దంపతులు ఆచరణలో చూపించారని పేర్కొన్నారు. విద్య ద్వారానే సమాజంలో సమానత్వం, చైతన్యం, అభ్యుదయం సాధ్యమని నమ్మిన ఆయన ఆశయాలు నేటి తరానికి స్ఫైతం ఆదర్శప్రాయమని అన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతి, మహిళల హక్కులు, సామాజిక న్యాయం కోసం మహాత్మా జ్యోతిరావు ఫూలే చేసిన సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రగడంపల్లి శ్రవణ్, ముడుమాల శ్రీకాంత్, యాదక్క, ఉమామహేశ్వరి, దాసరి రమేష్, మహమ్మద్ నయీం, పతియార నరసింహ, గొడుగు సంజీవ, పంబల రాజు, బద్దం శ్రీకాంత్ రెడ్డి, మంగళరం శ్రీనివాస్, గంగాధర్, సాయి మాలిక్, సుధీర్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

క్రైస్తవులు, ముస్లింలకు ప్రత్యేక స్మశాన వాటికలు ఏర్పాటు చేయాలి

ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కు ఆల్ కాలనీస్ ఫెడరేషన్ వినతి



గండిపేట(క్రైమ్ మిర్రర్): బండ్లగూడ జాగీర్, కిస్మత్‌పూర్, హైదర్‌షాకోట్ ప్రాంతాల్లో నివసిస్తున్న క్రైస్తవులు, ముస్లింలకు ప్రత్యేక స్మశాన వాటికలు ఏర్పాటు చేయాలని ఆల్ కాలనీస్ ఫెడరేషన్ ప్రతినిధులు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్‌ను కోరారు. శనివారం జీహెచ్ఎంసీ పరిధిలోని 121, 122, 123 వార్డులకు చెందిన ఫెడరేషన్ ప్రతినిధులు ఎమ్మెల్యేను కలిసి ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు. ఈ ప్రాంతాల్లో మైనారిటీ వర్గాలకు చెందిన ప్రజల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో అంత్యక్రియలు నిర్వహించేందుకు తగిన స్మశాన వాటికలు లేకపోవడం ఇబ్బందికరంగా మారిందని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. క్రైస్తవులు, ముస్లింలకు వారి సంప్రదాయాలకు అనుగుణంగా ప్రత్యేక స్థలాలు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ స్పందిస్తూ.. గతంలో చౌదరిగూడలోని సర్వే నంబర్ 186లో ఉన్న ప్రభుత్వ భూమిని స్మశాన వాటిక నిర్మాణానికి కేటాయించాలని కోరుతూ రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు ప్రతిపాదన లేఖ పంపినట్లు తెలిపారు. అయితే కొన్ని స్థానిక సమస్యల కారణంగా భూమి కేటాయింపు ప్రక్రియ నిలిచిపోయిందని వివరించారు. ఈ అంశంపై సంబంధిత అధికారులతో మరోసారి మాట్లాడి, పెండింగ్‌లో ఉన్న ప్రక్రియను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మైనారిటీల స్మశాన వాటిక సమస్యను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ కాలనీస్ ఫెడరేషన్ అధ్యక్షుడు వినయ్ రెడ్డి, ఉపాధ్యక్షుడు నదీమ్, ప్రధాన కార్యదర్శి నరేందర్ బాబు, కోశాధికారి వంశీ, కార్యవర్గ సభ్యులు విజయ్ పద్మనాభన్, అశోక్, మహమ్మద్, అజర్ తదితరులు పాల్గొన్నారు.

మణికొండలో వైభవంగా కార్తీక దీపోత్సవం, మహా చండీ హోమం

ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్



గండిపేటక్రైమ్ మిర్రర్: కార్తీక మాసాన్ని పురస్కరించుకుని మణికొండ డివిజన్ పరిధిలోని అల్కాపూర్ టౌన్‌షిప్, మహాత్మా గాంధీ పార్క్ (రోడ్ నంబర్ 25) వద్ద వాసవి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీక దీపోత్సవం, మహా చండీ హోమం కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా జరిగాయి. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక మాసం సందర్భంగా లోకకల్యాణం, సకల జనుల శ్రేయస్సు, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షిస్తూ నిర్వహించిన మహా చండీ హోమంలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. అనంతరం కార్తీక దీపోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం, పార్కు పరిసరాలు భక్తులతో సందడిగా మారాయి. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించడంతో ఆ ప్రాంతమంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వాసవి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, నిర్వాహకులు, స్థానిక నాయకులు, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తల్లారి మల్లేష్, మణికొండ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి, అధ్యక్షులు మెరుగు జితేందర్, నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు లక్ష్మీ శ్రీ, ఏర్పుల కుమార్, శ్రవణ్ కుమార్, గంగాధర్, శివగంగ,మహిళలు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

డీఆర్ఓ దశరథ్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ శంకర్ నాయక్



క్రైమ్ మిర్రర్,పాలకీడు : నల్లగొండ జిల్లా రెవెన్యూ అధికారిగా పనిచేసిన రూపావత్ దశరథ్ నాయక్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందడంతో, ఆయన కుటుంబ సభ్యులను శనివారం ఎమ్మెల్సీ శంకర్ నాయక్ పరామర్శించారు. జాన్ పహాడ్ దర్గా గ్రామపంచాయతీ పరిధిలోని కల్మెట్ తండాలో ఉన్న దశరథ్ నాయక్ స్వగృహానికి వెళ్లిన ఆయన చిత్రపటానికి నివాళు లర్పించి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, ఈ కష్ట సమయంలో ప్రభుత్వం వారి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. దశరథ్ నాయక్ మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మోతిలాల్ నాయక్, కాంగ్రెస్ ఆదివాసీ రాష్ట్ర నాయకులు మధు నాయక్, శోభన్ నాయక్, ప్రేమ్ కుమార్ నాగరాజు నాయక్, మాజీ ఎంపీపీ చోక్లా నాయక్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నార్సింగి సర్కిల్‌లో రూ.1.06 కోట్లతో వాటర్ పైప్‌లైన్ పనులకు శంకుస్థాపన



గండిపేటక్రైమ్ మిర్రర్: నార్సింగి సర్కిల్ పరిధిలో తాగునీటి సరఫరా వ్యవస్థను మరింత మెరుగుపరిచే దిశగా మరో అభివృద్ధి పనికి శ్రీకారం చుట్టారు. నెక్నాంపూర్ వార్డు పరిధిలోని కోహినూర్ సిటీ కాలనీ నుంచి గోల్డెన్ హిల్స్ వరకు హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు ఆధ్వర్యంలో రూ. 1.06 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న నూతన వాటర్ సప్లై పైప్‌లైన్ నిర్మాణ పనులకు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు, తాగునీటి సరఫరా సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పెరుగుతున్న జనాభా, నివాస ప్రాంతాల విస్తరణకు అనుగుణంగా నీటి సరఫరా వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. నూతన పైప్‌లైన్ నిర్మాణం పూర్తయితే ఆయా ప్రాంతాల ప్రజలకు తాగునీటి సరఫరాలో మరింత వెసులుబాటు కలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, జలమండలి అధికారులు, స్థానిక నాయకులు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
ఆదివారం 29-11-2026
9

ఉద్యాన విశ్వవిద్యాలయ నాన్ టీచింగ్ ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గ ఎన్నికలు

నవంబర్ 30న జనరల్ బాడీ సమావేశం.. ఉద్యోగుల సంక్షేమం, హక్కుల పరిరక్షణపై చర్చ

గండిపేట(క్రైమ్ మిర్రర్): శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం నాన్ టీచింగ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 30వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు జనరల్ బాడీ సమావేశం, నూతన కార్యవర్గ ఎన్నికలు నిర్వహించనున్నట్లు సంఘం అధ్యక్షుడు పోతురాజు యాదయ్య, ప్రధాన కార్యదర్శి ఎ. చెంచురామయ్య తెలిపారు. కాలేజ్ ఆఫ్ హార్టికల్చర్ ఆడిటోరియంలో ఈ సమావేశం జరగనుంది. విశ్వవిద్యాలయం పరిధిలోని నాలుగు కళాశాలలు, పది పరిశోధనా కేంద్రాలు, మూడు పాలిటెక్నిక్‌లు, ఒక కృషి విజ్ఞాన కేంద్రం కు చెందిన బోధనేతర ఉద్యోగులందరూ ఈ సమావేశానికి హాజరుకానున్నారు. ఈ సందర్భంగా ఉద్యోగుల సమస్యలు, సంక్షేమం, హక్కుల పరిరక్షణ, భవిష్యత్ కార్యాచరణ వంటి కీలక అంశాలపై సమగ్రంగా చర్చించనున్నారు. ముఖ్యంగా 2027 సంవత్సరానికి



సంబంధించి నూతన కార్యవర్గాన్ని ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నుకోనున్నారు. ఉద్యోగుల ప్రయోజనాలను కాపాడటంతో పాటు, వారి సమస్యల పరిష్కారానికి సమిష్టిగా కృషి చేసే నాయకత్వాన్ని ఎన్నుకోవడం ఈ సమావేశం ప్రధాన ఉద్దేశమని ప్రతినిధులు పేర్కొన్నారు. విశ్వవిద్యాలయ పరిపాలన, విద్యా కార్యకలాపాలు, పరిశోధనల నిర్వహణలో నాన్ టీచింగ్ ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకమని, వారి సమస్యల పరిష్కారం, సంక్షేమం కోసం ఉద్యోగులంతా ఐక్యంగా ముందుకు సాగాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశం ఉద్యోగుల మధ్య ఐక్యతను మరింత బలోపేతం చేయడంతో పాటు, సంఘం భవిష్యత్ కార్యాచరణకు దిశానిర్దేశం చేయనుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కావున విశ్వవిద్యాలయ పరిధిలోని అన్ని కళాశాలలు, పరిశోధనా కేంద్రాలు, పాలిటెక్నిక్‌లు, కేవీకేకు చెందిన నాన్ టీచింగ్ ఉద్యోగులందరూ పెద్ద సంఖ్యలో హాజరై నూతన కార్యవర్గ ఎన్నికల ప్రక్రియలో భాగస్వాములు కావాలని అధ్యక్షుడు పోతురాజు యాదయ్య, ప్రధాన కార్యదర్శి ఎ. చెంచురామయ్య విజ్ఞప్తి చేశారు.



నిజాయితీ చాటుకున్న ఆటో డ్రైవర్..

పోగొట్టుకున్న ఫోన్‌ను బాధితురాలికి అప్పగింత

గండిపేట(క్రైమ్ మిర్రర్): నిజాయితీకి నిలువుటద్దంగా నిలిచాడు ఓ ఆటో డ్రైవర్. ప్రయాణికురాలు ఆటోలో మరిచిపోయిన ఖరీదైన మొబైల్ ఫోన్‌ను గుర్తించి, నేరుగా పోలీస్ స్టేషన్‌కు చేరుకుని బాధ్యతగా తిరిగి అప్పగించిన ఘటన నార్సింగి ప్రాంతంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. అమృత గీతాంజలి అనే పాఠశాల ఉపాధ్యాయురాలు ఈరోజు ఉదయం తన పాఠశాల నుంచి ఉబర్ ఆటో నంబర్ టిజి12టి8277 బుక్ చేసుకుని అల్కాపూర్‌లోని తన నివాసానికి చేరుకున్నారు. ఆటో దిగి చార్జీ చెల్లించి ఇంట్లోకి వెళ్లిన అనంతరం తన మొబైల్ ఫోన్ ఆటోలోనే మరిచిపోయినట్లు గుర్తించారు. ప్రయాణ సమయంలో ఫోన్‌లో ఛార్జింగ్ అయిపోవడంతో పక్కన పెట్టి మరిచిపోయినట్లు తెలుసుకున్నారు. మరోవైపు నార్సింగి ప్రాంతానికి చేరుకున్న ఆటో డ్రైవర్ అశోక్‌కు ఆటోలో మోటరోలా మొబైల్ ఫోన్ కనిపించింది. ప్రయాణికురాలి ఫోన్ నంబర్ అందుబాటులో లేకపోవడంతో ఆమెను నేరుగా సంప్రదించలేకపోయారు. దీంతో బాధ్యతాయుతంగా వ్యవహరించిన అశోక్ నార్సింగి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి జరిగిన విషయాన్ని అధికారులకు వివరించారు. వెంటనే స్పందించిన ట్రాఫిక్ పోలీసులు ఫోన్ పోగొట్టుకున్న అమృత గీతాంజలికి సమాచారం అందించి, పోలీసు అధికారుల సమక్షంలో ఆటో డ్రైవర్ అశోక్ వద్ద ఉన్న మొబైల్ ఫోన్‌ను ఆమెకు తిరిగి అప్పగించారు. ప్రయాణికురాలి ఫోన్‌ను సొంతం చేసుకోవాలనే ఆలోచన చేయకుండా, బాధ్యతతో పోలీసులకు అప్పగించిన ఆటో డ్రైవర్ అశోక్ నిజాయితీని పలువురు అభినందిస్తున్నారు. ఇలాంటి నిస్వార్థమైన చర్యలు సమాజంలో మానవత్వం, నమ్మకాన్ని మరింత పెంపొందిస్తాయని స్థానికులు ప్రశంసించారు.

సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే వర్ధంతి



క్రైమ్ మిర్రర్,నేరేడుచర్ల : సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం నేరేడుచర్ల ఉత్తమ్ పద్మావతి నగర్ లో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి సయ్యద్ హుస్సేన్ మాట్లాడుతూ సమాజంలో అసమానతలు కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడి విద్యా వ్యాప్తి మరియు సామాజిక సమానత్వం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే అని ఆయన ఆశయాలను సేవలను భావితరాల వారు ఎల్లప్పుడూ మార్గదర్శకాలని చెప్పడం జరిగింది. ఇట్టి వారి యొక్క ఆశలను పాటిస్తూ సిపిఐ (ఎంఎల్)మాస్ లైన్ జిల్లా నాయకులు వాసపల్లయ్య పూలమాలలు వేసి నివాళు లర్పించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పివైఎల్ జిల్లా నాయకులు వాస కరుణాకర్, దేవయ్య, వెంకటేశ్వర్లు, ఎర్రమల్లశీను, మరియమ్మ , సత్యమ్మ,మల్లేశ్వరి ,దుర్గమ్మ ,రంజాన్ బి ,సావిత్రమ్మ ,ఫాతిమా, తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ కలహాల నేపథ్యంలో బామ్మర్దిపై బావ కత్తిపోటు

గండిపేట(క్రైమ్ మిర్రర్): కుటుంబ కలహాల నేపథ్యంలో ఆర్టీసీ డిపోలో పనిచేస్తున్న వ్యక్తిపై అతని బావ కత్తితో దాడికి పాల్పడిన పాల్పడాడు. వివరాల్లోకి వెళితే.. రాజేంద్రనగర్ ఆర్టీసీ డిపోలో పనిచేస్తున్న వ్యక్తికి, అతని బావకు మధ్య కుటుంబ వ్యవహారాల నేపథ్యంలో కొంతకాలంగా విభేదాలు ఉన్నట్లు తెలుస్తోంది. భర్త వేధింపులతో తీవ్ర మనోవేదనకు గురవుతున్న తన సోదరిని రక్షించేందుకు ఆమె సోదరుడు తన ఇంటికి తీసుకువచ్చాడు. అయితే తన భార్యను ఇంటికి తీసుకువచ్చాడన్న కోపంతో ఆగ్రహానికి గురైన భర్త, రాజేంద్రనగర్ ఆర్టీసీ డిపో ముందు తన బామ్మర్దిపై కత్తితో దాడి చేసినట్లు తెలిసింది. ఈ దాడిలో గాయపడిన బాధితుడిని స్థానికులు చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న రాజేంద్రనగర్ పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. కుటుంబ కలహాలే దాడికి కారణమా, ఘటనకు దారితీసిన ఇతర పరిణామాలేమైనా ఉన్నాయా అనే కోణంలో పోలీసులు విచారణ జరుపుతున్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు నమోదుపై బీఆర్ఎస్ విస్తృత ప్రచారం



గండిపేట(క్రైమ్ మిర్రర్): రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని మణికొండ, నెక్నంపూర్ డివిజన్ల పరిధిలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు ప్రక్రియపై భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) స్థానిక నాయకులు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం నెక్నంపూర్ డివిజన్ పరిధిలోని అలకపూర్ రోడ్ నంబర్ 25లో ఉన్న మహాత్మాగాంధీ (ఎంజీ) పార్కులో ఓటరు నమోదు ప్రచారానికి సంబంధించిన తెలుగు, ఆంగ్ల భాషల్లో రూపొందించిన కరపత్రాలతో పాటు ఇంటింటికీ ప్రచారం కోసం గోడ స్టిక్కర్లను ఆవిష్కరించారు. అక్టోబర్ 2023కు ముందు పట్టభద్రులైన మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలకు చెందిన అర్హులైన పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఈ సందర్భంగా నాయకులు కోరారు. అనంతరం ఉదయం వాకింగ్ కోసం పార్కుకు వచ్చిన పట్టభద్రులకు, పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు కరపత్రాలను పంపిణీ చేశారు. తమ కుటుంబ సభ్యులు, స్నేహితులు, బంధువులు, సన్నిహితుల్లో అర్హులైన పట్టభద్రుల వివరాలను సేకరించి వారందరూ ఓటరుగా నమోదు చేసుకునేలా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు ప్రత్యేక ప్రాధాన్యత ఉందని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును నమోదు చేసుకుని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీతారాం ధూళిపాళ, గుట్టమీది నరేందర్,బొమ్ము ఉపేంద్రనాథ్ రెడ్డి, అందె లక్ష్మణ్ రావు, సంగం శ్రీకాంత్, షేక్ ఆరిఫ్, సుమనళిని, భాను చందర్, సుమన్, గార్వ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి, లలితా క్లినిక్ డాక్టర్ రాజేశ్వర్ ప్రసాద్ తదితర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, పార్కుకు వచ్చిన పట్టభద్రులు పాల్గొన్నారు.

పెబ్బేరులో రేపు ఎస్ఐఆర్‌పై అవగాహన సదస్సు

సదస్సుకు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనారెడ్డి

కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, బీఎల్ఏ-2లు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపు



వనపర్తి నవంబర్ 28 క్రైమ్ మిర్రర్: ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (SIR) ప్రక్రియపై ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు అవగాహన కల్పించేందుకు ఆదివారం పెబ్బేరు పట్టణంలో ఆదివారం ఉదయం 11 గంటలకు సంత బజార్‌లో శ్రీ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ ప్రాంగణంలో ఈ సదస్సు జరుగుతుందని. కాంగ్రెస్ టౌన్ అధ్యక్షులు కొంతం దయాకర్ రెడ్డి తెలిపారు,ఈ కార్యక్రమానికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, కాంగ్రెస్ పార్టీ వనపర్తి జిల్లా అధ్యక్షులు శివసేనారెడ్డి, ఉమ్మడి పాలమూరు జిల్లా ఏఐసీసీ ఇన్‌చార్జి రవీంద్ర దాస్ ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు.ఎస్ఐఆర్ ప్రక్రియ, ఓటరు జాబితా సవరణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బూత్ స్థాయిలో నిర్వహించాల్సిన కార్యక్రమాలపై ఈ సదస్సులో అవగాహన కల్పించనున్నారు.ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, పట్టణ అధ్యక్షులు, కౌన్సిలర్లు, మార్కెట్ యార్డు అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల కార్యవర్గ సభ్యులు, బీఎల్ఏ-2లు, పీసీసీ సభ్యులు, సింగిల్ విండో అధ్యక్షులు, సర్పంచులు, మాజీ జెడ్పీటీసీలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాల నాయకులు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు, రైతు సంఘాల ప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, కాంగ్రెస్ మీడియా, వారియర్స్ పెద్ద సంఖ్యలో హాజరై సదస్సును విజయవంతం చేయాలని కోరారు.

ప్రపంచ అండర్-20 చెస్‌లో తెలంగాణ కుర్రాడు ప్రణీత్‌కు కాంస్యం

తెలంగాణకు చెందిన 19 ఏళ్ల గ్రాండ్‌మాస్టర్ వుప్పల ప్రణీత్ అంతర్జాతీయ స్థాయిలో మరోసారి మెరిశాడు. వెనిజులాలో జరిగిన ప్రపంచ అండర్-20 చెస్ ఛాంపియన్‌షిప్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచి కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నాడు. ఈ ఘనతతో అంతర్జాతీయ వేదికపై దేశ ఖ్యాతిని, తెలంగాణ ప్రతిష్ఠను మరోసారి చాటాడు.నల్గొండ జిల్లా అలగడప గ్రామానికి చెందిన ప్రణీత్ చిన్నతనం నుంచే చదరంగంలో అసాధారణ ప్రతిభ కనబరుస్తున్నాడు. గతంలో అండర్-11 విభాగంలో ప్రపంచ నంబర్ 1 ర్యాంకును సొంతం చేసుకున్నాడు. ఆ తర్వాత నిలకడైన ప్రదర్శనతో మార్చి 2022లో ఇంటర్నేషనల్ మాస్టర్ (ఐఎమ్) టైటిల్ దక్కించుకున్నాడు. 2023లో తన చివరి గ్రాండ్‌మాస్టర్ నార్మ్‌ను పూర్తి చేసి, భారతదేశపు 82వ గ్రాండ్‌మాస్టర్‌గా చరిత్ర సృష్టించాడు.ప్రపంచ చెస్ దిగ్గజం మాగ్నస్ కార్ల్‌సన్‌ను ఆదర్శంగా తీసుకునే ప్రణీత్, ప్రముఖ కోచ్ ఎన్‌వీఎస్ రామరాజు వద్ద శిక్షణ పొందుతున్నాడు. గ్రాండ్‌మాస్టర్ ద్రోణవల్లి హారిక వంటి మేటి క్రీడాకారిణిని తీర్చిదిద్దిన రేస్ అకాడమీలోనే ప్రణీత్ కూడా మెలకువలు నేర్చుకున్నాడు. తాజా విజయంతో ప్రణీత్‌పై క్రీడా వర్గాల నుంచి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

మందమర్రిలో ప్రశాంతంగా నవోదయ ప్రవేశ పరీక్ష

279 మందికి గాను 211 మంది విద్యార్థుల హాజరు

మందమర్రి, నవంబర్ 28 (క్రైమ్ మిర్రర్): మందమర్రి పట్టణంలోని తెలంగాణ మోడల్ స్కూల్ పరీక్షా కేంద్రంలో శనివారం జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్ష 2026 ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా, పకడ్బందీ ఏర్పాట్ల మధ్య పరీక్షను నిర్వహించారు.ఈ పరీక్ష ఉదయం 11:30 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు జరిగింది. పరీక్షా కేంద్రానికి మొత్తం 279 మంది విద్యార్థులు కేటాయించబడగా, 211 మంది హాజరయ్యారు. మరో 68 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు.పరీక్ష నిర్వహణకు చీఫ్ సూపరింటెండెంట్‌గా ప్రిన్సిపాల్ సారా తస్నీమ్ వ్యవహరించగా, సెంటర్ లెవల్ అబ్జర్వర్‌గా సిర్పూర్ కాగజ్‌నగర్ జవహర్ నవోదయ విద్యాలయానికి చెందిన కె. మంజుల విధులు నిర్వహించారు. పరీక్ష కొనసాగుతున్న సమయంలో మందమర్రి తహసీల్దార్ సతీష్ కుమార్, మండల విద్యాశాఖాధికారి రమేష్ రాథోడ్ కేంద్రాలను సందర్శించి పరీక్ష తీరును పరిశీలించారు.విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తూ, నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా పరీక్ష నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. పరీక్ష ప్రశాంతంగా, విజయవంతంగా పూర్తి కావడంలో సహకరించిన అధికారులకు, సిబ్బందికి చీఫ్ సూపరింటెండెంట్ సారా తస్నీమ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని అభినందించిన తోకల శ్రీనివాస్ రెడ్డి

పార్టీలకు అతీతంగా ప్రజాసేవ చేస్తున్న ద్వారా ఫౌండేషన్ సేవలు అభినందనీయం



గండిపేట(క్రైమ్ మిర్రర్): ప్రజారోగ్య పరిరక్షణే లక్ష్యంగా నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలు అభినందనీయమని బీజేపీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, రాజేంద్రనగర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని బండ్లగూడ జాగీర్‌లో ద్వారా ఫౌండేషన్ వ్యవస్థాపకులు నీరుడు పవన్ సాయి ఆధ్వర్యంలో బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి సహకారంతో నిర్వహించిన ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శిబిరంలో అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించి, నిర్వాహకులను అభినందించారు. పార్టీలకు అతీతంగా ప్రజాసేవే లక్ష్యంగా ద్వారా ఫౌండేషన్ పనిచేయడం ప్రశంసనీయమని పేర్కొన్నారు. క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులను ప్రాథమిక దశలోనే గుర్తించడం ద్వారా ప్రాణాలను కాపాడుకునే అవకాశం ఉంటుందని, ప్రజలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. సమాజానికి ఉపయోగపడే ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని, ప్రజలకు వైద్య సేవలు చేరువ చేయడంలో స్వచ్ఛంద సంస్థల పాత్ర కీలకమని తోకల శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

గండిపేట(క్రైమ్ మిర్రర్): సమాజంలో నెలకొన్న కుల, మత, సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా పోరాడి, విద్యనే సామాజిక మార్పుకు ప్రధాన ఆయుధంగా నిలిపిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే అని ద నేషనల్ అంబేద్కర్ సేన రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పంబల రాజు అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఆయన



చిత్రపటానికి ఘన నివాళులర్పిస్తూ పంబల రాజు మాట్లాడుతూ.. సమాజంలో అణగారిన వర్గాలు, మహిళలు విద్యకు దూరంగా ఉన్న కాలంలో వారి అభ్యున్నతి కోసం పూలే చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. విద్య ద్వారానే సమాజంలో అజ్ఞానం, మూఢనమ్మకాలు, అసమానతలను తొలగించి సమానత్వం సాధించవచ్చని తన జీవిత పోరాటం ద్వారా నిరూపించారని తెలిపారు. మహిళా విద్యకు ప్రాధాన్యతనిస్తూ, అణగారిన వర్గాల హక్కుల కోసం జీవితాంతం కృషి చేసిన ఆయన ఆశయాలు నేటి తరానికి కూడా మార్గదర్శకమని అన్నారు. పూలే చూపిన సామాజిక చైతన్యం, సమానత్వం, విద్యా ప్రాధాన్యత వంటి విలువలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయడమే ఆ మహనీయుడికి అందించే నిజమైన నివాళి అని పంబల రాజు పేర్కొన్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
10 ఆదివారం 29-11-2026



హరీశ్‌రావును కలిసిన పటాన్‌చెరు బిఆర్ఎస్ నేతలు

పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, నవంబర్ 28: బీఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రి హరీశ్‌రావును పటాన్‌చెరు వద్ద ఆ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి కుమార్తె వివాహం సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించేందుకు వెళ్తున్న హరీశ్‌రావును పటాన్‌చెరు వద్ద బీఆర్ఎస్ నాయకులు కలిసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి ఆదర్శ్‌రెడ్డి హరీశ్‌రావుతో పాటు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ జడ్పీటీసీ శ్రీకాంత్ గౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జగన్నాథ్ రెడ్డి తదితరులు పాల్గొని హరీశ్‌రావును మర్యాదపూర్వకంగా కలిశారు.

వెంకటాపూర్‌లో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్ సేగ్యం వెంకటేష్



మందమర్రి, నవంబర్ 28 (క్రైమ్ మిర్రర్): మందమర్రి మండలం వెంకటాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ సేగ్యం వెంకటేష్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ముందుగా కొనుగోలు కేంద్రం వద్ద భూమిపూజ నిర్వహించారు.అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యానికి ప్రభుత్వం మద్దతు ధర కల్పిస్తోందని తెలిపారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా ఐకేపీ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రంలో అవసరమైన సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సూదుల రాజేశ్వరి, సీసీ చారి, సీఏ పావని, గ్రామస్థులు, రైతులు పాల్గొన్నారు.

మూడు గ్రామాలకు సౌర విద్యుత్ వెలుగులు..
అధికారులకు భట్టి విక్రమార్క ఆదేశాలు

కొండారెడ్డిపల్లి తరహాలో మరో రెండు గ్రామాల్లో సోలార్ ప్రాజెక్టు
వ్యవసాయ అవసరాలకూ సౌర విద్యుత్ అందించేలా ప్రత్యేక కార్యాచరణ
విద్యుత్ సరఫరాలో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవు







క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (నాగర్ కర్నూల్): రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలకు నాణ్యమైన విద్యుత్ అందించడంతో పాటు సౌర విద్యుత్ వినియోగాన్ని మరింత ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపట్టిందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఇందులో భాగంగా ఎంపిక చేసిన మూడు గ్రామాల్లో సంపూర్ణ సౌర విద్యుదీకరణ కార్యక్రమాన్ని నిర్దేశిత ప్రమాణాలతో వేగవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా మన్ననూరులో టీజీఎన్‌పీడీసీఎల్ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వగ్రామమైన వంగూరు మండలం కొండారెడ్డిపల్లిలో అమలు చేస్తున్న సౌర విద్యుత్ నమూనాను మరో రెండు గ్రామాలకు విస్తరించాలని సూచించారు. బల్మూరు మండలంలోని కొండారెడ్డిపల్లి, తాడూరు మండలంలోని తుడుకుర్తి గ్రామాల్లోనూ ఇదే తరహా సోలార్ ప్రాజెక్టును సమర్థవంతంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. ఈ మూడు గ్రామాలను సంపూర్ణ సౌర విద్యుదీకరణలో రాష్ట్రానికే ఆదర్శంగా తీర్చిదిద్దాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.సౌర విద్యుదీకరణ కార్యక్రమం కేవలం ఇళ్లకు విద్యుత్ అందించడానికే పరిమితం కాకూడదని, వ్యవసాయ అవసరాలకు కూడా సౌర విద్యుత్ అందించేలా ప్రణాళికలు రూపొందించాలని భట్టి విక్రమార్క సూచించారు. రైతుల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు సౌర విద్యుత్ వినియోగించే అవకాశాలను పరిశీలించాలని, సోలార్ ప్లాంట్ల ఏర్పాటుతో రైతులకు గరిష్ఠ ప్రయోజనం కలిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ అవసరాలను తీర్చడంతో పాటు రైతులకు ఆర్థికంగా మేలు జరిగే విధంగా ప్రాజెక్టును రూపొందించాలని పేర్కొన్నారు.ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడంలో అధికారులు ఎలాంటి నిర్లక్ష్యం వహించినా సహించేది లేదని ఉప ముఖ్యమంత్రి హెచ్చరించారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో విద్యుత్ సరఫరాకు సంబంధించి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. విధుల పట్ల అలసత్వం ప్రదర్శించినా, విద్యుత్ సరఫరాలో లోపాలు గుర్తించినా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.నాణ్యమైన విద్యుత్ సరఫరాకు అవసరమైన సామగ్రి, పరికరాల కొరత లేకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని తెలిపారు. ప్రజలకు నిరంతరాయంగా మెరుగైన విద్యుత్ సేవలు అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. విద్యుత్ సరఫరాపై ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను తీవ్రంగా పరిగణించాలని, సమస్యలు తలెత్తిన వెంటనే స్పందించి పరిష్కరించాలని భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు.

చిన్నారుల ఆరోగ్యకర ఎదుగుదలకు పోషకాహారం అవసరం: సీడీపీవో విష్ణుప్రియ

మంచిర్యాల, నవంబర్ 28 (క్రైమ్ మిర్రర్): చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు పోషకాహారం ఎంతో అవసరమని మంచిర్యాల సీడీపీవో విష్ణుప్రియ అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలు చిన్నారుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేస్తున్నాయని పేర్కొన్నారు.శనివారం మంచిర్యాల ప్రాజెక్టు పరిధిలోని రాంనగర్ సెక్టార్ ముస్లిం బస్తీ--1 అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన సామూహిక కార్యక్రమానికి సూపర్వైజర్ జ్యోతి, సీనియర్ అసిస్టెంట్ స్వరూపతో కలిసి ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆరు నెలల వయస్సు పూర్తయిన చిన్నారులకు తల్లిపాలతో పాటు అదనపు పోషకాహారం అందించాలని సూచించారు. దీనివల్ల పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు దోహదపడుతుందని వివరించారు.చిన్న వయస్సు నుంచే పిల్లల్లో చదువుపై ఆసక్తి పెంపొందించేందుకు అక్షరాభ్యాసం ఉపయోగపడుతుందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారం, ఆరోగ్య సేవలు, ప్రీ-స్కూల్ విద్యా కార్యక్రమాలను గర్భిణులు, బాలింతలు, తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అనంతరం చిన్నారులకు సంప్రదాయబద్ధంగా అన్నప్రాసన, అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ కాంతకృష్ణ, ఆయా మంజుల, తల్లులు, గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.



GHMC GREATER HYDERABAD MUNICIPAL CORPORATION
hmda Growing Global
TS-bPASS

MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com



SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.